
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



1
వరంగల్ హనుమకొండ
జయశంకర్ భూపాలపల్లి
జనగామ, హబూబాబాద్
ములుగు
శనివారం 21 జనవరి 2023



నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ నగరంలో ఎజె మిల్లు సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం షట్ డౌన్ విధించడం వల్ల ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు స్టేషన్ రోడ్డు, ఖిలా వరంగల్, శంభునిపేట, మామునూరు ప్రాంతాల్లో విద్యుత్ వుండదని డిఇ శెంకేసి మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు.

నిధుల లేమితో సర్పంచ్‌ల ఆందోళన

ఏకగ్రీవం నజరాన ఏదీ..? - 15వ ఆర్థిక సంఘం నిధులపై దోబూచులాట



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రామపంచాయతీలలో ఏకగ్రీవంగా సర్పంచ్‌లు ఎన్నికైతే రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షలను గ్రామాభివృద్ధికి నజరానగా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. సర్పంచ్‌ల పదవీకాలం 4 ఏళ్ల పూర్తయినా నేటికీ ఆ నిధులను రాష్ట్రప్రభుత్వం విడుదల చేయలేదు. ఇదిలా వుంటే తాజాగా 15వ ఆర్థిక సంఘం నిధు లను సైతం గ్రామపంచాయితీలకు ఇవ్వకపో వ డం పట్ల సర్పంచ్‌లు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నా రు. హన్మకొండ జిల్లా పంచాయతీ అధికారి వి.జగదీశ్వర్ 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు దఫాలవారీగా విడుదలైనట్లు చెప్పారు. ఏకగ్రీవంగా సర్పంచ్‌లు ఎన్నికైతే రాష్ట్ర ప్ర భుత్వం ఇస్తామన్న నజరానపై ఆదేశాలు మాకేమి రాలేదన్నారు. అటు నజరాన నిధులు అందక, ఇటు 15వ ఆర్థిక సంఘం నిధులు రాక సర్పంచ్‌లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారి మాటలకు, సర్పంచ్‌ల మాటలకు పొంతన లేదు.

రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా సర్పంచ్‌లను ఎన్నుకున్న పంచాయతీలకు గ్రామాభివృద్ధికిగాను రూ.10 లక్షల నిధులు ఇస్తామని ప్రకటించింది. పంచాయతీల ఎన్నికలు ముగిసి 4ఏళ్లుగడిచినా నేటికీ ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌లకు, ఆయా గ్రామాల అభివృద్ధికి నేటికీ విడుదల చేయకపోవడం పట్ల సర్పంచ్‌లు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. హన్మకొండ పంచాయతీ అధికారి వి. జగదీశ్వర్ జిల్లాలోని 208 పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు ఇప్పటికే రెండు దఫాలుగా విడుదలైనట్లు చెబుతున్నారు. ఇప్పటి వరకురూ. 4.86 కోట్లు విడుదలయ్యాయని స్పష్టం చేశారు. 2022 అక్టోబర్, నవంబర్ మాసాల్లో ఈ నిధులు విడుదలైనట్లు వివరించారు. ఈ నిధులను పంచాయతీ సర్పంచ్‌లు వినియోగించు కుంటున్నట్లు కూడా చెప్పారు. కాని ఆచరణలో భిన్నమైన పరిస్థితి వుంది. శాయంపేట మండలం లోని పలువురు సర్పంచ్‌ల వివరణ కోరితే అసలు 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం ఎదురుచూస్తున్నట్లు చెబుతు న్నారు. శాయంపేట మండలంలోని సాదోనిపల్లి సర్పంచ్ పోడమేకల మమత సంపత్, హుస్సేన్‌పల్లి సర్పంచ్ గుండెకారి రజిత శ్రీనివాస్‌లను 'నవతెలంగాణ' వివరణ కోరితే ఆ నిధులు ఇప్పటి వరకు రాలేదని స్పష్టం చేశారు.

ఈ ఇద్దరూ సర్పంచ్‌లు కూడా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌లు కావడం గమనార్హం. 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీల ఖాతాలో జమ అయ్యాయా ? లేక ట్రాక్టర్‌ల ఇఎంఐల కింద జమ చేశారా ? అని ప్రశ్నిస్తే, ఆ నిధులను సర్పంచ్‌లు చెక్ ద్వారానే విడిపించుకొని ఇఎంఐ చెల్లించాల్సి వుంటుందని, ఇప్పటికే సర్పంచ్‌లు 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకుంటున్నారని జిల్లాపంచాయతీ అధికారి (డిపిఓ) స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పలువురు సర్పంచ్‌లను విచారించగా, డిపిఓ చెప్పిన కథనానికి పూర్తిగా భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఇప్పటికీ 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం వేచి చూస్తున్నామన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీల సర్పంచ్‌లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నజరాన కోసం ఎదురుచూస్తున్నా, నేటికీ రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం గమనార్హం. ఇదిలా వుంటే హన్మకొండ జిల్లాలో వున్న 208 పంచాయతీలలో 60 పంచాయతీలు మాత్రమే ట్రాక్టర్, ట్రాలీలను బ్యాంకుల నుండి రుణాలను తీసుకొని కొనుగోలు చేసినట్లు, మిగతా పంచాయతీలలో వారికి వున్న నిధులతో ట్రాక్టర్, ట్రాలీలను కొనుగోలు చేశాయని డిపివో వివరించారు.

ఏకగ్రీవం నజరాన ఏదీ..?

రాష్ట్ర ప్రభుత్వం గత పంచాయతీ ఎన్నికల సందర్భంలో ఏకగ్రీవంగా సర్పంచ్‌లను ఎన్నుకుంటే రూ.10 లక్షల నజరాన ఇవ్వనున్నట్లు ప్రకటించింది. హన్మకొండ జిల్లాలోనే 208 పంచాయతీలలో 17 పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. ఈ పంచాయితీలకు ఇప్పటికీ రూ.10 లక్షల నజరాన రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదు. సర్పంచ్‌లు ఈ విషయమై ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్‌లను సంప్రదించినా ఎటువంటి స్పందన లేకపోవడంతో చేసేదేమి లేక ఊరుకున్నారు.

లిఖితపూర్వక ఆదేశాలు రాలేదు : వి. జగదీశ్వర్, డిపిఓ, హన్మకొండ జిల్లా

ఏకగ్రీవంగా సర్పంచ్‌లను ఎన్నుకున్న పంచాయతీలకు నజరాన నిధులకు సంబంధించి మాకు ఎలాంటి లిఖితపూర్వక ఆదేశాలు రాలేదు. 15వ ఆర్థిక సంఘం నిధులు రెండు దశల్లో ఒకసారి రూ.1.08 కోట్లు, మరోమారురూ.3.06 కోట్లు మొత్తంగా రూ. 4.86 కోట్ల నిధులు విడుదలయ్యాయి.

15వ ఆర్థిక సంఘం నిధుల కోసం ఎదురుచూపు : పోడమేకల మమత సంపత్, సర్పంచ్, సాదోనిపల్లి



సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై 4 ఏండ్లు గుడుస్తున్నా నేటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న రూ.10 లక్షల నజరానా నేటికీ ఇవ్వలేదు. ఈ విషయం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లినా ఫలితం లేదు. 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం వేచి చూస్తున్నాం. దసరా ఉత్సవాల కోసం రూ.30 వేలు ఖర్చు చేశాం. గత ఏడాది గాలి, దుమారంతో విద్యుత్ స్తంభాలు విరిగిపోగా రూ.30 వేలు ఖర్చయ్యింది.

10 నెలలుగా చెల్లింపులు లేవు : గుండెకారి రజిత శ్రీనివాస్, సర్పంచ్

15వ ఆర్థిక సంఘం నిధులు నెలనెలా ఇవ్వాల్సి వుండగా కేంద్రం విడుదల చేసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదు. గ్రామానికి రూ.32,500 రావాల్సి వుండగా, గత 10 నెలలుగా చెల్లింపులు చేయలేదు.

యావత్‌దేశం చూపు సీపీఎం వైపు

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య



నవతెలంగాణ-మట్టెవాడ

దేశంలోని, రాష్ట్రంలోనీ పేదల పక్షాన నిలబడి పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఎం పార్టీ అని అందుకే యావత్ దేశం చూపు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) వైపు ఉన్నదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య అన్నారు. వరంగల్ జిల్లా రామ సురేందర్ భవన్‌లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలుగంటి రత్నమాల అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన సీపీఎం జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం పేదరికం, నిరుద్యోగం, ఆకలి కేకలతో ఉంటే ఆదుకునే నాయకుడే లేరని పాలనకు వచ్చే ప్రతి నాయకుడు ఆస్తులు ఎలా సంపాదించుకోవాలని చూస్తున్నాడే తప్ప పేదవాడికి ఏం అవసరమో చూసేవారే లేరని అన్నారు. అధికారంలోకి ఎలా రావాడానికి అనేక తప్పుడు వాగ్దానాలు చేస్తూ అధికారం చేపట్టాక వంచనలు చేస్తున్న బూర్జువ పార్టీలు ప్రజల జీవితాలతో ఆడు కుంటున్నాయన్నారు. భూ స్వాములకు కొమ్ముకాస్తూ కార్పొరేటీకరణకు తెగబడి దేశాన్ని ఆర్థికంగా దెబ్బ తీసేలా చేస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారం వచ్చాక నల్లధనాన్ని దేశంలోకి రప్పించి దేశ ప్రజల ఒక్కొక్కరి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షల చొప్పున వేస్తామని ఒక్కరూపాయి ఇచ్చిన పాపాన పోలేదని తప్పుడు హామీలతో గద్దెనెక్కి పేదలు మోయలేని విధంగా గ్యాస్, పెట్రోలు,నూనె,నిత్యవసర ధరలను పెంచుకుంటూ పేదవాన్ని పేదవాడిలాఉంచుతూ ధనవంతులను మరింత ధనవంతులుగా చేస్తున్నారని మండిపడ్డారు. భూస్వాముల వైపు బిజెపి ఉంటే పేదల పక్షాన సిపిఎంపార్టీ నిలబడి పోరాటాలు చేస్తుందని ప్రతి పేదోడికి ఇండ్లు వచ్చేవరకు పోరాటాలు చేస్తామని నిత్యవసర వస్తువుల ధరలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేసి ప్రభుత్వ మెడలు వంచుతామని అన్నారు.

వరంగల్ జిల్లా కార్యదర్శి రంగయ్య మాట్లాడుతూ పోడు భూముల సమస్యల మీద వరంగల్ నగరంలో ఎన్నో ఉద్యమాలు చేసిన చరిత్ర కాటిదని ఇళ్లస్థలాల విషయంలో కూడా ఎన్నో ఉద్యమాలు చేస్తున్నా మనిఅన్నారు. స్థానిక సమస్యల మీద పోరాటాలు చేయాల్సి వచ్చిన అలుపెరగకుండా పోరాటాలు చేయాలని ప్రజా సమస్యలు తీరేవరకు పెద్ద ఎత్తున పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. పోరాటాలకు కావలసిన ఖర్చులు కూడా మనం భరించుకోవాలని అన్నారు. ప్రజా సమస్యలపై కార్యకర్తల పోరాటాలు స్ఫూర్తిదాయకమని మరింత కష్టపడాల్సిన అవసరం ఉందని అన్నారు. అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గతంలో మన పార్టీలో పనిచేసి పేరు ప్రఖ్యాతలు వచ్చాక ఇతర పార్టీలోకి వెళ్లిన వారి పరిస్థితి అత్యంత దయానియంగా ఉందని వారిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ప్రజల కోసం పనిచేసే నిజాయితీగల కమ్యూనిస్టులను ప్రజలు ఎప్పుడు మరిచిపోరని అందుకే దేశం చూపు కమ్యూనిస్టుల వైపు ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్ జిల్లా కార్యవర్గం సభ్యులు ఇసంపెల్లి బాబు, సింగారపు బాబు, సమ్మన్న, యాదగిరి, శ్రీధర్, హనుమకొండ ఏరియా కమిటీ సభ్యులు పార్టీ లీడర్స్, శాఖ కార్యదర్శులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో ఐటీడీఏ డీఈ, ఏఈలు





నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

ఏటూరునాగారంలోని ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ ఏఈ, డీఈలు లంచం తీసుకుంటూ ఏసీబీ వలకు చిక్కారు. ఏఈగా విధులు నిర్వర్తిస్తున్న హబీబ్ ఖాన్, డీఈగా విధులు నిర్వర్తిస్తున్న నవీన్‌కుమార్‌లు రూ.50వేలు లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడారు. ఈ ఘటన శుక్రవారం సాయంత్రం 6గంటల సమయంలో ఐటీడీఏ కార్యాలయంలో చోటుచేసుకుంది. మేడారం గత జాతరలో పెయింటింగ్ పనులు చేసిన కాంట్రాక్టర్‌కు ఇంజనీరింగ్ విభాగం నుండి రూ.16లక్షల చెక్కు విడుదల చేయాల్సి ఉంది. రెండు నెలల క్రితమే కాంట్రాక్టర్‌కు నిధులు విడుదల కాగా చెక్కు చెల్లించడానికి చాలారకాలుగా కాంట్రాక్టర్‌ను వేధించినట్లు తెలిసింది. ఏఈ, డీఈలు రూ.50వేల లంచం డిమాండ్ చేశారు. ఈ కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులనుఆశ్రయించాడు. దాంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి అవినీతి అధికారుల భరతం పట్టారు. ఈ ఘటనతో ఒక్కసారిగా ఐటీడీఏలో కలకలం రేగింది. ఇంకా ఏసీబీ అధికారుల విచారణ కొనసాగుతూనే ఉంది.

అవినీతి అధికారులను విడిచిపెట్టం : ఏసీబీ డీఎస్పీ సుదర్శన్

అవినీతికి పాల్పడుతున్న అధికారులను విడిచిపెట్టేది లేదని వరంగల్ ఎసిబి డిఎస్పి సుదర్శన్ తెలిపారు. డిఎస్పి విలేకరులతో మాట్లాడారు. రెండు నెలల క్రితమే ములుగు జిల్లా కేంద్రానికి చెందిన సంజీవ అనే కాంట్రాక్టర్‌కు నిధులు మంజూరు అయ్యా యని అన్నారు. చెక్కు చెల్లించడానికి ఇద్దరు 90,000 డిమాండ్ చేసినట్లు తెలిపారు. అయితే మొదటగా రూ. 50 వేలు, చెక్కు క్లియరెన్స్ అయిన తర్వాత 40వేలు ఇచ్చే విధంగా మాట్లాడుకున్నారు.

కాగా కాంట్రాక్టర్ 80వేలు ఇస్తానన్నా కూడా ఇద్దరు ఒప్పుకోలేదన్నారు. ఈనెల 10న ఈ విషయం నాదృష్టికి రాగా విచారణ చేపడుతుండగా ఐటీడీఏలో సాయంత్రం 6 గంటల సమయంలో ఇద్దరు లంచం తీసుకుంటూ మాకు దొరికారని తెలిపారు. వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

మినీ మేడారం జాతర పనులు ముమ్మరం

మినీ జాతరకు రూ. 2.82 కోట్లు





నవతెలంగాణ-తాడ్వాయి

వచ్చే నెల ఫిబ్రవరి 1 నుండి 4 వరకు జరుగు మినీ మేడారం (మండే మిలిగే పండుగ) జాతరకు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య సూచనల మేరకు ఏటూర్‌నాగారం ఐటిడిఏ పిఓ అంకిత్ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రత్యేకంగా మేడారం, కొండాయి, ఐలాపూర్, దొడ్ల, మల్యాల గ్రామాల్లో ప్రత్యేకంగా రూ.2.82 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరయ్యాయి. ఐటిడిఏ పిఓ ద్విచక్ర వాహనంపై ప్రయాణించి ప్రత్యేక చొరవతో పనులను పరిశీలిస్తున్నారు. మినీ మేడారం జాతరలో భాగంగా ఎండోమెంట్ ఈవో రాజేంద్రం ఆధ్వర్యంలో ఎండోమెంట్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గద్దెలు, క్యూలైన్ల వద్ద చలువ పందిళ్ళు వేసున్నారు. అదనంగా దేవాలయంలో 50 సీసీ కెమెరాలను అమర్చారు. లైటింగ్ సిస్టం కూడా అమర్చారు. గద్దెల ప్రాంగణం మినీ జాతరకు సుందరంగా తయారైంది. ఎండోమెంట్ అధికారులు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో విధులు నిర్వహిస్తున్నారు. ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావులు ఆలయం వద్దని ఉండి మిగతా శాఖల అధికారుల సమన్వయంతో శానిటేషన్, తాగునీరు టాయిలెట్స్, క్యూ లైన్లు తదితర భక్తులకు సౌకర్యాలను కల్పిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా మినీజాతరకు నిరంతరం విద్యుత్తు విరజిమ్మి (వెలిగే) విధంగా ముమ్మరంగా ఏర్పాట్లు కొనసాగిస్తున్నారు. ఆర్డబ్ల్యుఎస్ ఏఈ నవీన్ ఆధ్వర్యంలో మంచినీటి సౌకర్యం మమ్మర ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. మిగతా శాఖ అధికారులు కూడా పనులను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. మినీ జాతరకు వనదేవతలను దర్శించుకోవడానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండావచ్చి వన దేవతలను దర్శించుకుని వెళ్లవచ్చని అధికారులు చెబుతున్నారు. జాతరకు వచ్చు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు.

నేటి నత్య ప్రదర్శనను విజయవంతం చేయండి : ప్రభుత్వ చీఫ్‌విప్



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పద్మభూషణ్ అవార్డ్ గ్రహీత,భారతీయ సుప్రసిద్ధ నాట్యకత్తె డాక్టర్ మల్లిక సారాభాయ్ నత్య ప్రదర్శనను విజయవంతం చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ వినయ్భాస్కర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడారు. శనివారం హనుమకొండ కుడా మైదానంలో సాయంత్రం ఆరు గంటలకు వ రంగల్ కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే నత్య ప్రదర్శన జరుగుతుందని దీనిని విజయవంతం చేయాలని కోరారు.కాకతీయులు నడియాడిననేల ఘన చరిత్రను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత కాకతీయ వారసులుగా మనందరిపై ఉందని అన్నారు.ప్రభుత్వ సలహాదారు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ బాధ్యులై పాపారావు మాట్లాడుతూ ప్రముఖ శాస్త్రవేత్త విక్రమ్-మణాళిని సారభాయ్ ల కూతురైనటువంటి డాక్టర్ మల్లికసారభాయ్ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించిందని ఇట్లాంటి మరోగొప్ప కార్యక్రమానికి ఓరుగల్లు వేదికవ్వడం చాలా గొప్ప విషయమని పాపారావు అన్నారు. ప్రజలందరూ సాయంత్రం 6 గంటలకు (హయగ్రీవచారి) కూడా మైదానంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.. ఈ మీడియా సమావేశంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్,ఆదర్శ లా కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్,కల్పలత సూపర్ బజార్ చైర్మన్ జనార్దన్,కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాలా వెంక రెడ్డి శుక్రవారం ఆయన నిరుపేదలు వేసుకున్న గుడిసెలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్న, భూ కబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లు చేసుకొని అమ్ముకుంటున్న వారి పై చర్యలు తీసుకోవ డంలో, అధికారులు విఫలం చెందారు. రాజ్యాంగంలో పొందుపరిచిన అంశం జీ వించే హక్కును స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల దాటుతున్న, ఇప్పటికీ పేద వానికి నిలువ నీడ, కూడు, గూడు, విద్య, వైద్యం అందక కోట్లాది మంది జీవిస్తు న్నార న్నారు. ధనిక, పేదల మధ్య అంతరాలు నిరంతరం ఎక్కువగా దూరం అవుతుం ది. దేశ సంపద 40 శాతం డబ్బు ఒక శాతం కార్పొరేట్ చేతుల్లో ఉండడం బాధా కరం. మరొక పక్క వ్యవసారంగం పూర్తిగా సంక్షేమంలో కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వం ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం బడ్జెట్లో కోత విధించడం సిగ్గుచేటని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై ప్రజాఉద్యమాలను నిర్మిస్తామని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, మండల కార్యదర్శి ఊట్కూరిరాములు, జిల్లాకార్యవర్గ సభ్యులు లక్ష్మను, రామస్వామి, స్వ ప్న, గొర్రె శ్రీనివాసు, ఆదామ్, నాగయ్య, కొమురయ్య, నక్క వనమ్మ రమేష్ ,తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో సవాలక్ష సమస్యలు !



విద్యార్థుల సంఖ్య తక్కువే
మెరుగైన సౌకర్యాలు కరువు
పర్యవేక్షణ అంతంత మాత్రమే

నవతెలంగాణ-వరంగల్

ప్రస్తుత ప్రభుత్వ నివేదికల ప్రకారం రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రథమికోన్నత ప్రాథమికోన్నత ఉన్నత బడులలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తక్కువ కావడం సోచనీయం. కరోనా మహమ్మారి విద్యా వ్యవస్థ మీద కూడా తీవ్ర ప్రభావము చూపించినప్పటికీ అనంతర పరిణామాలు విద్యార్థులను ఆన్లైన్ క్లాసులు సెల్‌ఫోన్లు వినియోగము విద్యా స్థితిగతులను మార్చి వేసిందనడంలో అతిశక్తి లేదు.క్రమేనా తిరిగి పాఠశాలలు పునరుద్ధరింపబడినప్పటికీ పాఠశాలలో విద్యార్థులు చేరికలు స్వల్పంగానే ఉండిపోయాయి .ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులు యథావిధిగా రావడంతో ప్రైవేట్ విద్యా సంస్థలు సఫలీకతం అయినప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో అనుకున్న స్థాయిలో తిరిగి విద్యార్థులు రాకపోగఆదర్శ పాఠశాలలో కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయములు గురుకుల పాఠశాలల్లో ఆసక్తి చూపడంతో క్రమేణ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది .ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసంతో పాఠశాలలో పారి శుధ్య అవసరమైన సదుపాయాల వ్యవస్థ కొంతమేర స్తంభించిపోయిందని చెప్పవచ్చు మంచినీటి సౌకర్యం శానిటేషన్ వ్యవస్థ విద్యుత్ సౌకర్యం అస్తవ్యస్తంగా మారడం విద్యార్థులు పలు ఇబ్బందులు పడిన సంఘటనలు లేక పోలేదు .

ఉపాధ్యాయ నిష్పత్తికి విద్యార్థులు లేకపోవడం ఆర్థికంగా ఎంతో కొంత ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లలను సైతం ప్రైవేటు విద్యాసంస్థలలో చేరడానికి ఆస క్తి చూపిస్తూన్నా.. ప్రైవేట్ విద్యా సంస్థల్లో అర్హత కలిగిన బోధకులు మౌళిక వసతులు ఏమేరకు ఉన్నరో పరిశీలిస్తేగానీ తెలియదు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులు అర్హత కలిగిన ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నప్పటికీ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు లేకపోవడం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలపై ఆసక్తి చూపడం తదితర కారణాలవల్ల ఒకప్పుడు ఉన్న ప్రభుత్వ పాఠశాలల తీరు నేడు కనుమరుగయ్యే పరిస్థితికి వచ్చింది.

పాఠశాలలలో కరువైన అధికారుల పర్యవేక్షణ..

ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు చెల్లించి తమ పిల్లలను పంపిస్తున్న సందర్భాలే ఎక్కువ . ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వాలు విద్యార్థులకు ఉచిత విద్యమధ్యాహ్న భోజనము వీలైనన్ని సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ విద్యార్థులను ప్రభుత్వ బడులు ఆకర్షించడం పరిమితం అవడం ఒక ఎత్తు అయితే ప్రభుత్వ పాఠశాలలోతరగతికి ఉండవలసిన విద్యార్థుల సంఖ్య లేకపోవడం గమనార్హం.ప్రభుత్వ పాఠశాల పనితీంపై అధికారులు పర్యవేక్షణ మాత్రం లోపభుయిష్టంగా ఉందన్న అభిప్రాయాలు లేకపోలేదు చాలా ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయిలో మరుగుదొడ్లు నీటి సరఫరా సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో లేకపోవడం అవసరమైన స్వీపర్లు లేకపోవడం పాఠశాల వాతావరణం ఒకింత అనుకున్న స్థాయిలో లేదనే భావన కొంత మంది లొ లేకపోలేదు

మధ్యాహ్న భోజన విషయంలో కూడా అధికారులు పొందుపరిచిన రోజువారి ఆహార పదార్థాల వినియోగ తీరు కూడా సక్రమంగా లేదనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి అసంపూర్తిగా కొన్ని చోట్ల సౌకర్యాలు లేని ప్రభుత్వ పాఠశాలలో గోచరిస్తున్నాయి.

గురుకుల ఆదర్శ పాఠశాలల వైపే ఆసక్తి...

ఆర్థిక స్తోమత లేని విద్యార్థుల తల్లిదండ్రులు సైతం గురుకుల పాఠశాలలో ఆదర్శ పాఠశాలకే మొగ్గ చూపడం ద్వారా ఆదర్శ పాఠశాలలో గురు కుల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిన సంఖ్యతో పోలిస్తే ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ ఉన్నత ప్రథమికోన్నత పాఠశాల స్థాయిలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఏవో కొన్ని మినహా చాలావరకు పాఠశాలలో విద్యార్థుల కొరత అధికంగా ఉంది. చెప్పవచ్చు.కానీ ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఎనిమిదో తరగతి వరకు ఉన్నప్పటికీ చాలామంది విద్యార్థులు జిల్లాలో ని ప్రయివేటు పాఠశాలలో మండల స్థాయిలో ఉన్న ఆదర్శ పాఠశాలలు గురుకుల పాఠశాలలు కస్తూరి భా గాంధీ బాలికల విద్యాలయాలను ఆశ్రయించడం శోచనీయం..

ప్రభుత్వ బడులలో ఇంగ్లీషు మీడియం ప్రభావం

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్నప్పటికీ ఇటీవల కాలంలో ప్రతి పాఠశాలలో ఎనిమిదో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్రమంలో కొంతవర కు ప్రాథమిక పాఠశాల స్థాయి చదువుకునే పిల్లల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అనుకుంటున్నారు ఈ విషయాంలో ప్రాథమిక స్థాయి విద్యార్థుల తమకు తల్లిదండ్రులు దగ్గర్లోని ప్రభుత్వ పాఠశాలలోకి పంపించడానికి ముగ్గు చూపడం కొంత ఉపశమనం అని చెప్పవచ్చు.

ప్రదానంగా ప్రభుత్వ ప్రాథమిక విద్య స్థాయిలో విద్యార్థుల సంఖ్య పెంచగలగాలి అప్పుడే ఉన్నత ప్రాథమికోన్నత పాఠశాలలు మనుగడను కొనసాగుతాయని అందుకు అనుగుణంగా విద్యా వ్యవస్థ లలో మార్పులు చోటు చేసుకునే విధంగా ప్రణాళిక లు సిద్ధం చేసుకుని అమలుచేయాలని విశ్లేషకులు భావిస్తున్నప్పటికి మెరుగైన సౌకర్యలతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల వ్యవస్థలో సంపూర్ణంగా ఉన్నతమైన విలువలతో కూడిన విద్యాభ్యాసం విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా పలు అభివద్ధి కార్యక్రమాలు చేపడు తు న్న ప్రభుత్వం ఇంకా పూర్తి స్థాయిలో విస్తతంగా క్షేత్రస్థాయిలో పటిష్టమైన ప్రణాళికలతో నిరంతర సంబంధిత అధికారుల పర్యవేక్షణతో ప్రభుత్వ పాఠశాలల పై ప్రత్యేక దష్టి సారిస్తే ప్రభుత్వ బడులు కూడా పూర్వ వైభవాన్ని పొందుతాయనడంలో సందేహం లేదు.

ఆలయాల అభివృద్ధి పట్ల బీజేపీ నిర్లక్ష్యం : ఎర్రబెల్లి

నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి వంద కోట్లు
శివపార్వతుల కళ్యాణానికి కేటీఆర్, హరీష్ రావులు



నవతెలంగాణ-పాలకుర్తి

హిందూయిజం ముసుగులో రాజకీయం చేస్తూ మతతత్వాన్ని రెచ్చగొట్టేందుకు కుట్రలు చేస్తున్న బిజెపి చారిత్రక ఆలయాల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఎర్రబెల్లి ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లో కవులు, కళాకారులతోపాటు కాకతీయుల కాలం నాటి కట్టడాల అభివృద్ధి పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఆలయాల అభివద్ధిని విస్మరించిన బిజెపి ప్రభుత్వం మతతత్వాన్ని రెచ్చగొడుతూ మత విద్వేషాలకు ఆజ్యం పోస్తుందని ఆరోపించారు.కవులు, కళాకారులకు పుట్టినిల్లు పాలకుర్తి ప్రాం తమని, పాలకుర్తి నియోజకవర్గంలో పేరుగాంచిన గొప్ప కవులు ఉన్నారని తెలిపారు. ఆలయాలను చారిత్రక కట్టడాలను అభివృద్ధి చేయడంతో పాటు పాలకుర్తి ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ 100 కోట్ల నిధులను మంజూరు చేయడంతో నాణ్యత ప్రమాణాలతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. మహాశివరాత్రి రోజున జరిగే శివపార్వతుల కళ్యాణానికి రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావులు హాజరై రూ.25 కోట్లతో నిర్మించనున్న హరిత హెూటల్ శంకుస్థాపనతో పాటు, పాల్కురికి సోమనాథుడి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా పాలకుర్తి ఆలయంలో జరిగే శివపార్వతుల కళ్యాణంతో పాటు, శ్రీరామ నవమి సందర్భంగా వల్మీడీలో జరిగే సీతారాముల కళ్యాణానికి నియోజకవర్గంలోని ప్రజలందరూ కుటుంబ సమేతంగా తలంబ్రాలను తీసుకువచ్చి కళ్యాణం లో పాల్గొనాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పాలకుర్తి సర్పంచు వీరమనేని యాకాంతరావు, వరంగల్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆర్ సునిత, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కవిత, డిసిసిబి జిల్లా వైస్ చైర్మన్ కె. వెంకటేశ్వర రెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, ఆలయ ఈవో నండూరి రజిని కుమారి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, డిఆర్డిఓ రాంరెడ్డి తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, ధర్మకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



వినియోగదారులపై భారాలు మోపే రెగ్యులేటరీ కమిషన్ ఆదేశాలు ఉపసంహరించుకోవాలి

- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

వినియోగదారులపై బారాల మోపే రెగ్యులేటరీ కమిషన్ ఆదేశాలు ఉపసంహరించుకోవాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి బంద్ సాయిలు డిమాండ్ చేశారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన సిపిఎం నాయకులు సమావేశానికి సిపిఎం జిల్లా నాయకులు,కే.రాజయ్య అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ

ప్రతి నెలా ఇంధన సర్దుబాటు చార్జీలను పెంచుకోవచ్చని, ఈ పెంపుదలకు రెగ్యులరేటరీ కమిషన్ అనుమతులు అవసరం లేదని తెలుపుతూ డిస్ట్రిబ్యూటరీ కమిటీ(డిస్కాంలు)లకు విద్యుత్ నియంత్రణ మండలి స్వేచ్ఛ కల్పించడం పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ అభ్యంతరం వ్యక్తం చేస్తుందన్నారు. విద్యుత్ వినియోగదారులపై భారాలు మోపే ఈ ఆదేశాలను తీవ్రంగా ఖండిస్తూ, తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 2018 నుండి 2022 వరకు రెగ్యులేటరీ కమిషన్ టారీఫ్ నిర్ణయించలేదు. డిస్కాంలు ఎలాంటి టారీఫ్ ప్రతిపాదనలు ఇవ్వలేదని, గత నాలుగేళ్ల బాకీలు రు.33వేల కోట్ల వసూళ్లకు 2022-23లో టారీఫ్ ప్రతిపాదనలో ఎలాంటి సూచనలు లేవన్నారు. రెగ్యులేటరీ కమిషన్ అనుమతి లేకుండానే డిస్కాంలు గత సంవత్సరం "డెవలప్మెంట్ ఛార్జీలు" పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారాలు వేసి వేల కోట్ల రూపాయలను అక్రమంగా వసూలు చేస్తున్నాయని ఆరోపించారు.డిస్కాంలు అంతర్గత సామర్థ్యం పెంచుకోకుండా వినియోగదారులపై భారాలు వేస్తున్నాయని, నేటికీ డిస్ట్రిబ్యూషన్ నష్టాలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. చట్ట ప్రకారం బొగ్గు, గ్యాస్, నీరు తదితర ముడి సరుకుల ధరలు పెరిగినప్పుడు వాటికి అనుగుణంగా ఛార్జీలను పెంచాలని డిస్కాంలు దరఖాస్తులు పెట్టుకుంటే రెగ్యులేటరీ కమిషన్ బహిరంగ విచారణ జరిపి ముడిసరుకుల ధరలకనుగుణంగా ఛార్జీలను నిర్ణయించాలన్నారు. ముడిసరుకు ధరలు పెరుగుతున్నాయని డిస్కాంలు తప్పుడు లెక్కలు చూపించి వినియోగదారుల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ సలహా మేరకు డిస్కాంలు "ఫ్యూయల్ సర్ ఛార్జీలు" ఎప్పటికప్పుడు వసూలు చేసుకోవాలని గత నాలుగు రోజుల క్రితం విద్యుత్ నియంత్రణ మండలి ప్రకటించడం అత్యంత దుర్మార్గం అని మండిపడ్డారు. 2023 ఫిబ్రవరిలో విద్యుత్ ఛార్జీల పెంపుపై బహిరంగ విచారణ ఉన్నందున, జనవరి 30లోపు విద్యుత్ ఛార్జీల పెంపుపై డిస్కాంల ప్రతిపాదనలపై అభ్యంతరాలను తెలియజేయాలని రెగ్యులేటరీ కమిషన్ ప్రకటించిందని, ఫిబ్రవరిలో జరిగే బహిరంగ విచారణలో టారీఫ్ను నిర్ణయించే వరకు వినియోగదారుల నుండి ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయరాదని, రెగ్యులేటరీ కమిషన్ ఇచ్చిన అక్రమ ఆదేశాలను తక్షణమే ఉపసంహరించుకుని

వినియోగదారులపై భారాలు పడకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రమేష్, పి.రాజేందర్, డి.కిరణ్, పార్టీ నాయకులు వి.రాజయ్య, రజాక్, కిట్టు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో పీఎస్ఈ త్వరితగతిన పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో ఓటరు జాబితా లో ఉన్న ఫోటో సిమిలర్ ఎంట్రీస్ (పి.ఎస్.ఈ) త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తయ్యేలా జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి. రవికిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో జాతీయ ఓటర్ దినోత్సవం, పి.ఎస్.ఈ ఎంట్రీ ధృవీకరణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, ఓటర్ ఐ.డి. తో ఆధార్ అనుసంధానం ప్రక్రియ పై వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా

ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి 25 న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, ప్రతి జిల్లాలో ఎన్నికల కమిషన్ చే జారీ చేసిన సాంగ్ ను మైక్ ల ద్వారా వినిపించిన అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించాలని,80 సంవత్సారాలు వయస్సు పైబడిన ఓటర్ లను, నూతన ఓటర్ లను సన్మానించుకోవాలని కలెక్టర్ లకు ఆయన సూచించారు. ఎన్నికల కమిషన్ అందించే ఓటరు పాటను స్థానిక కేబుల్ చానెళ్లలో, సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని సూచించారు. ఈ సంవత్సరం ఓటరు దినోత్సవం యొక్క థీమ్ లినథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ షుయ్యర్‌లి దీని ప్రకారం ప్రతి ఒక్కరు ఎన్నికల సమయంలో ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీ లో సైతం ఓటరు దినోత్సవం వేడుకలను నిర్వహించి ప్రతిజ్ఞ చేయించాలని ఆయన సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ లింకేజ్ అనుసంధానం ప్రశంసనీయంగా ఉన్నదని, అర్బన్ ప్రాంతంలో ప్రణాళిక రూపొందించుకొని ఆధార్ లింకేజ్ ఎక్కువగా చేయాలనీ అధికారులను ఆయన సూచించారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 35 వేల పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న 12 లక్షల పి.ఎస్.ఈ ఎంట్రీలను బూత్ స్థాయి అధికారులు వంద శాతం రాబోయే 15 రోజుల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, దానికి అవసరమైన చర్యలు తీసుకుంటూ, విజయవంతం అయ్యే విధంగా జిల్లా ఎన్నికల అధికారులు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. రెండు చోట్ల ఓటరు నమోదు ఉన్న 12 లక్షల కేసుల్లో దాదాపు 80 శాతం మేర ఫీల్డ్ వెరిఫికేషన్ చేసే సమయంలో సమస్య పరిష్కారం అవుతుంది కాబట్టి ఫీల్డ్ వెరిఫికేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఆదేశించారు.

జిల్లాలో నూతనంగా ఓటరు నమోదు చేసిన అభ్యర్థులకు ఓటరు కార్డులు పోస్టల్ శాఖ ద్వారా ఓటర్లకు చేరే విధంగా జిల్లా స్థాయిలో అవసరమైన చర్యలు



తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో పి.ఎస్.ఈ ఎంట్రీ పరిష్కారం కోసం 100శాతం ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, ఆధార్ లింక్ పూర్తి చేస్తామని, నూతన ఓటరు కార్డు పంపిణీ పోస్టల్ ద్వారా పూర్తి చేస్తామని, ఓటరు దినోత్సవం వేడుకలను సూచనల మేరకు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ వీడియో సమావేశంలో ఎలక్షన్ సిబ్బంది అబ్బాస్, నవీన్ , తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీపీ, జడ్పీటిసి

నవతెలంగాణ-చిట్యాల

పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పిటిసి గొర్రె సాగర్ శుక్రవారం మండల కేంద్రంలో ఆ సంఘం సొసైటీ అధ్యక్షుడు ఈగ కోటేశ్వర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జడ్పిటిసి సభ్యుడు గొర్రె సాగర్, మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు కట్కూరి నరేందర్, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు కట్కూరి పద్మ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘాల ఏర్పరచుకోవడం వల్ల ఆర్థిక పురోభివద్ధి సాధించవచ్చు అని వారు తెలిపారు. చిరు వ్యాపారులకు సంఘాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్, కోశాధికారి సామల రాజేందర్, ఉపాధ్యక్షుడు సామల రమేష్, ఆడిట్ సభ్యుడు చిప్ప విశ్వనాథం, సభ్యులు నాగుల రమేష్, క్యాథమ్ మార్కండేయ, చింతకింది దశరథం, సామల యాదగిరి పాల్గొన్నారు.

ఈశ అగ్రి సీడ్స్ వారి అవగాహన సదస్సు

నవతెలంగాణ-చిట్యాల

ఈషా అగ్రి సీడ్స్ ఆధ్వర్యంలో మిరప తోట పైన అవగాహన సదస్సు కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. మండలంలోని చల్లగరిగా గ్రామానికి చెందిన రైతు రావుల సురేష్ మిరప క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు ఈశ అగ్రి సీడ్స్ తెలంగాణ రీజినల్ మేనేజర్ కట్ల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఈశ సీడ్స్ వారి ఈశ గోల్డ్,5186, సలర్ సన్నాలకు చెందిన మిరప రకాలు రైతులను లాభాల బాటిలో ఉంచేలా తోడ్పడుతుంది అన్నారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా రోగనిరోధక శక్తి కలిగి ఉండడం ఈశ అగ్రి సీడ్స్ వారి ప్రత్యేకత అని చెప్పారు ఈ రకానికి చెందిన మిరప తోట ఏపుగా పెరిగి కాయ రంగు,పరిమాణం మొదటి కోత నుండి చివరి కోత వరకు ఒకే విధంగా ఉంటుంది. కాయ పరిమాణంతోపాటు గింజలు ఎక్కువగా ఉండటం వల్ల పంట దిగుబడి అధికంగా ఉంటుంది అని, తెలిపారు నాణ్యమైన విత్తనాలు అందించడంలో ఈశ అగ్రి సీడ్స్ సంస్థ ఎప్పుడు ముందు ఉంటుందని పేర్కొన్నారు. రైతు రావుల సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఈ విత్తనాన్ని (ఈషా గోల్డ్) ఎంచుకోవడం ద్వారా పెట్టుబడి వ్యాయం తగ్గడంతో పాటు అధిక దిగుబడి వచ్చే విధంగా రైతుకి ఎంతో భరోసాగా ఉంటుంది అని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి శ్రీ భవాని ట్రేడర్స్ చిట్యాల, భగవతి సీడ్స్, వరంగల్, చిట్యాల, చల్లగరిగె, రేపాక గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

కంటి వెలుగు క్యాంపును సందర్శించిన జెడ్పీ సీఈఓ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబటికార్యాలయంలో అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమ శిబిరాన్ని శుక్రవారం జెడ్పి సీవో మండల ప్రత్యేక అధికారి రఘువరన్ సందర్శించారు. ఆయన వెంట ఎంపీడీవో శంకర్‌నాయక్, పలిమెల ఎంపీడీవో ప్రకాశ్ రెడ్డి, మహాదేవపూర్ అంబటిపల్లి సర్పంచ్లు శ్రీపతి బాపు, ఎర్రవెల్లి విలాస్ రావు, డాక్టర్లు జగదీష్, సుస్మిత, గ్రామ కార్యదర్శులు వంటేరు సతీష్, హెల్త్ సూపర్‌వైజర్ మసులు అలీ, హెల్త్ అసిస్టెంట్ రాజారామయ్య, సత్యనారాయణ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కంటి వెలుగుపై ప్రచారం

కంటి వెలుగు వెలుగుపై మహదేవపూర్ మండలంఅంబటిపల్లి గ్రామంలో సర్పంచి విలాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం కళ బందాల బందాలచే అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో,ఉప సర్పంచ్ వల్లాల శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి వంటేరు సతీష్ కళాకారుల బందం,అంగన్వాడి టీచర్మహిళా గ్రూపు సభ్యులు సిబ్బంది ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

గాయపరిచిన కేసులో ఎంపీటీసీ అరెస్ట్

నవతెలంగాణ-గణపురం

గాయపరిచిన కేసులో ఎంపీటీసీ కాలియా సాగర్ ను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై అభినవ్ తెలిపారు. మండలంలోని బుర్రకాయల గూడెం గ్రామంలో గ్రామపంచాయతీ నిర్మాణం శంకుస్థాపన కోసం పనులు చేస్తుండగా పనులను అడ్డుకొని ఇద్దరిని గాయపరిచినందుకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

కాటారం మండల కేంద్రంలో ఆగని అక్రమ కట్టడాలు

- ప్రభుత్వ నిబంధనలు తూట్లు
- రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణాలు..?
- లక్షల్లో పంచాయితీ ఆదాయానికి గండి
- పేరుకే నోటీసులు తర్వాత ఇంటి యజమానితో సెటిల్మెంట్
- చోద్యం చూస్తున్న పంచాయతీ మండల అధికారులు
- ముడుపుల కోసమేనా మౌనం...?

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలంలో ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ నిర్మాణం అవుతున్న అక్రమ నిర్మాణాలకు చెక్ పెట్టే నాధుడు కరువయ్యాడు. ఆకాశానంటే నిర్మాణాలను చూసి ప్రజలు మొక్కున వేలేసుకుంటున్నారు. సామాన్య ప్రజలు ఇండ్ల నిర్మాణం చేపడితే నిర్మాణాలకు అనుమతులు లేవని, ఆపాలని నోటీసులు అందజేసి కట్టడిగా చేస్తారు. ఆ నిర్మాణంలో ఆపే అధికారులు, పంచాయతీ పాలకవర్గం బడా బాబుల నిర్మాణాలకు వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తున్నారని గట్టిగా వినిపిస్తున్న వాదన. ప్రజలను పై అధికారులను మభ్యపెట్టే విధంగా నిర్మాణదారులకు నోటీసులు అందజేసి ఆపాలని చెప్పడం. వారు అదే అదునుగా భావించి నిర్మాణాలు స్పీడ్ పెంచడం చకచకా జరిగిపోతున్నాయి. ప్రారంభ దశ నుంచి నోటీసులు ఇచ్చామని మభ్యపెట్టే అధికారులు, నిర్మాణాలు చివరి దశకు చేరుకునే సరికి నిర్మాణాలు ఆగకపోవడం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుంటారు.

మండలంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం జి ప్లస్ టు మాత్రమే నిర్మించుకోవచ్చు కానీ కొందరు జి ప్లస్ టు కు అనుమతులు తీసుకొని జి ప్లస్ త్రీ భవనాలను నిర్మిస్తున్నారు. ఇప్పటికీ కొన్ని భవనాలలో అనుమతుల కంటే రెండు మూడు అదనపు అంతస్తు నిర్మాణం జరగగా తాజాగా నిర్మాణలు కూడా ప్రారంభమైంది. నివాసం (రెసిడెన్షియల్) కోసం అనుమతులు తీసుకొని అనంతరం కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణాలు సాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. భవన నిర్మాణాల అనుమతి కోసం ప్రస్తుత రేట్ల ప్రకారం ప్రతి చదరపు మీటరుకు నివాస గహాలకు సుమారు రూ 10 నుండి 14, కమర్షియల్ గహాలకు సుమారు రూ.20 నుండి 26 వరకు పంచాయతీకి చెల్లించాల్సి ఉంటుంది.నివాస గహాలకు అనుమతులు తీసుకొని కమర్షియల్ గహాలు నిర్మించినట్లయితే పంచాయతీలకు లక్షల్లో ఆదాయానికి గండి పడుతుంది. అదనప అంతస్తుల అనుమతి కోసం ప్లాన్ సమర్పించే తరుణంలోనే టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ శాఖకు అప్లై చేయాల్సి ఉంటుంది. ఈ పద్ధతిని దాదాపు ఎవరు పాటించడం లేదని కాటారం మండల పరిధిలో జరుగుతున్న నిర్మాణశైలి చూస్తే అర్థమవుతుంది. ఇటువంటి కట్టడాలు నిలిపివేసే సంబంధిత బిల్డర్లపై పంచాయతీరాజ్ చట్టం 1994 ప్రకారం చర్యలు తీసుకునే వెసులుబాటు ఉన్న అధికారులు ఎందుకు తీసుకోవడం లేదన్నది అందరిని విధిస్తున్న ప్రశ్న. కాటారం మండల పరిధిలో అక్రమ నిర్మాణాల హవా ఇదే సాగుతుంది. పునాదుల స్థాయిలోనే అనుమతులు లేని కట్టడాలు నివారించాల్సిన పంచాయతీ అధికారులు భవనాలు నిర్మాణం శరవేగంగా పూర్తవుతున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

అక్రమ నిర్మాణాలు ఏదేచ్ఛగా జరుగుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు మౌనం వహించేది కేవలం ముడుపుల కోసమేనా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత భారీ మొత్తంలో అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారంటే ఎంత పెద్ద మొత్తంలో భారీ ముడుపుల అందాయో అర్థం చేసుకోవచ్చని స్థానికులు అంటున్నారు. ముడుపుల కోసం పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలకు కొమ్ము కాయకుండా అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పరిపాలన

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-గణపురం

ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాడని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కొనియాడారు. శుక్రవారం మండలం లోని రంగారావుపల్లి. సీతారాంపురం. అప్పయ్యపల్లి. బుర్రకాయలగూడెం గ్రామాలలో 75 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవనాలకు, అంతర్గత సిసి రోడ్లకు శంకు స్థాపన చేశారు. అనంతరం26 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను,9 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్. చెక్కులను, మొత్తం రూ.29,99,016 లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.సీఎం కేసీఆర్‌గ్రామాల సమగ్రాభివద్దే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారని గ్రామాలలోని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పట్టణాలకు దీటుగా అభివద్ధి చెందాలని లక్ష్యంతో చిన్న గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీ భవనాలకు అంతర్గత సిసి రోడ్లకు నిధులు కేటాయిస్తు న్నారని అన్నారు. దేశంలోనే పేదింటి ఆడబిడ్డ పెళ్లి జరిగితే కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా రూ.100116 అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభు త్వం అన్నారు. గ్రామాలలోని ప్రజలు సీఎం కేసీఆర్ గారికి తెలంగాణ రాష్ట్రానికి అండగా నిలవాలని కోరారు. అనంతరం అప్పయ్యపల్లి గ్రామంలో నూతనంగా ఏ ర్పాటు చేసిన సిఎస్సి సెంటర్ ను సందర్శించి, గ్రామ ప్రజలకు మంచి సర్వీసు లను అందించాలని..నిరుద్యోగ యువత ప్రభుత్వ జాబ్ రాలేదని బాధపడకుండా, స్వయం ఉపాధి వైపు ప్రయత్నించి, పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మామిడి రవి. రామంచ భద్రయ్య. ఐలోని శశిరేఖా రామచంద్ర రెడ్డి. కాలియా రజిత బాబు. ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి .టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పొలుసాని లక్ష్మీనరసింహారావు. తహసిల్దార్ సతీష్ కుమార్. గ్రామ కమిటీ అధ్యక్షుడు వైనాల వెంకటేష్. కాళ్ల రంగయ్య .బొబ్బల సాంబయ్య పాల్గొన్నారు.



పోలీస్ పహారా మధ్య బుర్రకాయల గూడెం జీపీ నిర్మాణానికి భూమి పూజ

పోలీసుల పహారా మధ్య బుర్రకాయల గూడెం గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి.చెశారు. ప్రభుత్వం కొత్త గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు మంజూరు చేయగా బుర్రకాయల గూడెం గ్రామానికి మంజూరు అయింది. ఈ క్రమంలో సర్పంచ్ కాళీయ రజిత బాబు. గురువారం శంకుస్థాపన కోసం పనులు చేస్తుండగా ఎంపిటిసి కాలియాసాగర్. మరో నలుగురు కలిసి ఈ భూమి తమదని దాడి చేసిన విషయం తెలిసిందే. దీంతో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రెస్టేజ్ గా తీసుకొని శుక్రవారం పోలీస్ బందోబస్తు మధ్య గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామస్తులకు పలు హామీలు ఇచ్చారు. త్వరగా ఈ భవనాన్ని పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కాలియా రజిత బాబు, నారగాని దేవేందర్ గౌడ్, పొట్ల నగేష్, మధుసూదన్ రావు, ఎంపీటీసీ శివశంకర్ గౌడ్, మంద అశోక్ రెడ్డి, తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో అరుంధతి, వైస్ ఎంపీపీ అశోక్, కో-ఆప్షన్ చోటేమియా, టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పొలుసాని లక్ష్మీనరసింహారావు, నాయకులు మోతె కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

సేవాలాల్ సేన జిల్లా స్థాయి సమావేశం

నవతెలంగాణ -మహాముత్తారం

గొత్రిలో జరుగు బంజారా కుంభమేళ కు భారీగా బంజారులు తరలిరావాలని జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మహాముత్తారం మండలంలో యమన్ పల్లి ప్రధాన కూడలిలో అధ్యక్షులు హట్కర్ దేవ్‌సింగ్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేనా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరుగుతున్న మీటింగ్ ను అనుసరించి రూపాయలు దేరేముందు బంజారాల ఆరాధ్య గురువును స్మరించుకుంటూ జై సేవా లాల్ జై జై సేవాలాల్ జై బంజారా, అంటూ నినాదాలు ఇస్తూ జిల్లా సమావేశాలకు బయలు దేరారు. ఈ కార్యక్రమంలో అలోత్‌రుబిన్, లావుడియా సంగులాల్, రాందాస్, ప్రతాప్, పర్తినాయక్, లావుడియా రామ్ సింగ్ నాయక్, మంగు నాయక్, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులు అంకిత భావంతో పనిచేయాలి

- ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి
- అంగన్వాడీల పనితీరు అధ్వానంగా ఉంది
- మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచుల ఆగ్రహం

నవతెలంగాణ-గణపురం

అధికారులు అంకితభావంతో పనిచేస్తూ ప్రజాప్రతినిధులకు సహకరించాలని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కావటి రజిత రవీందర్. అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. మండలంలో అంగన్వాడీ సెంటర్లలో భారీ అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని. సెంటర్లలో అంగన్వాడి టీచర్లు ఉండటం లేదని సర్పంచ్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి కొత్తగా వచ్చానని అలాంటి పొరపాట్లు లేకుండా చూస్తానని సమావేశంలో హామీ ఇచ్చారు. .అంగన్వాడి టీచర్లు ఏదైనా ప్రభుత్వ కార్యక్రమాలు జరిగితే అక్కడికి హాజరు కావడం లేదని చెల్పూర్ సర్పంచ్ నడివల్లి మధుసూదన్ రావు అన్నారు. అనంతరం మిషన్ భగీరథ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు కొన్ని గ్రామాలలో మంచి నీరు రావడంలేదని అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని సర్పంచులు ఎమ్మెల్యే దష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు రెండో దశ కార్యక్రమాన్ని చేపట్టిందని దీనిని ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలన్నారు. డాక్టర్లు అందుబాటులో ఉండి కంటి పరీక్షలు చేసుకున్న వారికి అద్దాలతోపాటు ఆపరేషన్లు చేరించాలన్నారు. అధికారులు. ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ గ్రామాల అభివద్ధికి సహకరించాలన్నారు. గ్రామాలకు ఏమైనా నిధులు అవసరముంటే తాను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గండ్ర పద్మ సత్యనారాయణరావు, ఎంపీడీవో అరుంధతి, తహసిల్దార్ సతీష్ కుమార్, వైస్ ఎంపీపీ అశోక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పొట్ల నగేష్, సర్పంచులు నారాగాని దేవేందర్ గౌడ్, మధుసూదన్‌రావు, మమత సుధాకర్, విజయ అశోక్ రెడ్డి, కుమారస్వామి, రవి, శశిరేఖ , ఎంపీటీసీలు శివ శంకర్ గౌడ్, మంద అశోక్ రెడ్డి, సరస్వతి శ్రీనివాస్, చెన్నూరి రమాదేవి మధుకర్, సుధర్మ మలహల్‌రావు, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి

- ఎంపిపి మల్హల్ రావు
- విద్య, విద్యుత్, భగీరథ అధికారులను నిలదీత

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాబోయేది వేసవి కాలం కావున గ్రామాల్లో తాగునీటి సమస్యలకు శాశ్వతంగా పరిస్కారం అయ్యేలా చూడాలని మండల ఎంపిపి చింతలపల్లి మల్హల్ రావు మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఎంపిడిఓ నరసింహమూర్తి నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులు లేక విద్య వ్యవస్థ అధ్వాన్నంగా మారిందని, మధ్యాహ్న భోజనాల్లో పురుగులు, నాణ్యత లేకుండా ఉంటుందని, తాడిచెర్ల బిసి కాలనిలో ప్రమాదకరమైన చేతులకు తగిలే లూజు విద్యుత్ వైర్లు, మిడిల్ పోల్స్ వేయాలని,కరెంట్ బిల్లుల పేరుతో రైతులను వేధిస్తూ స్టాటర్లు తియొద్దని, మోకాపై సెంటు భూమిలేకున్నా అక్రమంగా ఆన్ లైన్ పట్టాలు పొంది, రైతు బంధు సొమ్మును స్వాహా చేస్తున్న అక్రమార్కులతోపాటు ఆయా గ్రామాల్లో విఆర్ఏ పై ఉన్న అక్రమ పట్టాలు తొలగించాలని ఎంపిటిసి సభ్యురాలు రావుల కల్పన మొగిలి, సర్పంచ్ శనిగరం రమేష్,కొప్షన్ ఆయూబ్ ఖాన్,పిఎసిఎస్ చైర్మన్ ప్రకాష్ రావు లు సంబంధించిన అధికారులను నిలదీశారు.అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సమస్యలు పరిస్కారం చేయాలని ఎంపిపి ఆదేశించారు.ఇప్పలపల్లి పాటశాలలో నిలిసిపోయిన మధ్యాహ్న భోజనంపై బాధ్యత లేకుండా వ్యవహరించడపై ఎంఈఓ, ఉపాధ్యాయులపై మండిపడ్డారు. స్వశక్తి సంఘాలను బలోపేతం చేయడంలో సెర్ప్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. మూడు నెలలకు ఒక సారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి కొందరు అధికారులు, ప్రజాప్రతినిధులు గైహాజరవడంపై అసంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అయిత కోమల రాజిరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్, పశు వైద్యాధికారి జగపతి రావు, వ్యవసాయ అధికారి ముంజ మహేష్, ఏఈలు సంపత్, హరిత, అశోక్, సర్పంచ్ మమత నర్సయ్య, జనగామ స్వరూపబాపు, అజ్మీరా ప్రమీల రాజు నాయక్, జగన్‌నాయక్, లింగమూర్తి, కుమారస్వామి, ఎంపిటిసిలు స్వప్న, కవిత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నర్సరీ సందర్శించిన జడ్పిసిఈఓ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోనిపెద్దంపేట గ్రామపంచాయతీలోనిర్వహిస్తున్న నర్సరీని శుక్రవారం జిల్లా పరిషత్ సిఈఓ రఘువరన్ సందర్శించారు. ఆయన వెంట ఎంపీడీవో శంకర్ నాయక్, సర్పంచి సత్యసాగర్, కార్యదర్శి బల్లసృజన్ పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగు ఎంతో లాభదాయకం

నవతెలంగాణ-చిట్యాల



ఆయిల్ ఫామ్ పంట సాగు రైతులకు ఎంతో లాభదాయకమైందని జిల్లా ఉద్యాన శాఖ , జిల్లా వ్యవసాయ అధికారి సునీల్ కుమార్, విజయభాస్కర్లు అన్నారు శుక్రవారం మండలంలోని జూకల్ , నైన్ పాక, రైతు వేదికలలో ఉద్యాన శాఖ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ వ్యవసాయ అధికారులు సునీల్ కుమార్ విజయభాస్కర్, సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ఆయిల్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ గండ్ర గౌతంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేపట్టడం వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు. మిగతా అన్ని రకాల పంటలతో పోలిస్తే పామాయిల్ పంట రైతులకు అనేక ప్రయోజనాలను చేకూర్చుతుంది అన్నారు. ఆయిల్ పంట పైన ఆసక్తి ఉన్న రైతులు తమకు దగ్గరలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులకు సంప్రదించాలన్నారు దరఖాస్తు చేసుకున్న రైతులను క్షేత్రస్థాయి సందర్శన కొరకు అశ్వరావుపేట లో విజయవంతంగా సాగు చేస్తున్న రైతు క్షేత్రాలలో కి తీసుకువెళ్లి, నేరుగా వివరించడం జరుగుతుందన్నారు. గండ్ర గౌతంరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పెరిగిన భూగర్భ జలాలకు అనుగుణంగా రైతులు పామాయిల్ పంట సాగు చేస్తే పెట్టుబడి ఖర్చులు తగ్గడంతోపాటు ఆదాయం పెరుగుతుందన్నారు. జెడ్పిటిసి గొర్రె సాగర్ మాట్లాడుతూ మొదటి మూడు సంవత్సరాల వరకు అంతర పంటల ద్వారా రైతులకు ఆదాయం సమకూరుతుందన్నారు. పామాయిల్ పంటలో ఎటువంటి చీడపీడల బెడద ఉండదన్నారు ఖచ్చితమైన మార్కెట్ సదుపాయం ఉండడం వలన పక్కా నీటి వ్యవస్థ కలిగిన రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు ఆసక్తి కనబరచాలన్నారు అలాగే ఉద్యాన శాఖ ద్వారా మొక్కలకు, డ్రిప్పు పరికరాలకు నాలుగు సంవత్సరాల యాజమాన్యానికి రాయితీ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద, జూకల్ గ్రామ సర్పంచ్ పుట్టపాక మహేందర్, నైన్ పాక గ్రామ సర్పంచ్ తొట్ల లక్ష్మీ ఐలయ్య, కోఆప్షన్ మెంబర్ ఎండి రాజ మహమ్మద్ గ్రామ కోఆర్డినేటర్ లు, స్థానిక క్లస్టర్ ఏఈఓ లు, రైతులు సమ్మి రెడ్డి, కుమార స్వామి పాల్గొన్నారు.

బాలకార్మికులతో పని చేపిస్తే చర్యలు

రైతుపై కేసు నమోదు - ఎస్సై అశోక్

నవతెలంగాణ-వెంకటాపురం

బాలకార్మికులను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని ఎస్సై అశోక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పాత్రపురం గ్రామానికి చెందిన ఓ రైతు తన మిర్చి పంటలో పనులకు బాలకార్మికులతో చేయిస్తున్నట్లు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినోదకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ తోటలో పని చేస్తున్న కూలీలను పరిశీలించగా చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన 13 సంవత్సరముల బాలికను వ్యవసాయ పనులలో కూలీకి పెట్టుకున్నందున ఆవ్యక్తి పై కేసునమోదు చేసినట్లు తెలిపారు. 14 సంవత్సరాలలోపు పిల్లలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

నవతెలంగాణ-చిన్నగూడూరు

ఇటీవల గ్రానైట్ లారీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు, తీవ్రంగా గాయాలైన వాళ్లకు ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ శుక్రవారం మంగోలీగూడెం గ్రామానికి వెళ్లి ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబాలను ఓదార్చి మనోధైర్యం కల్పించి మాట్లాడారు. ప్రమాదానికి కారకులైన వారి నుండి 11 లక్షల 50 వేల రూపాయలను బాధితులకు వచ్చేలా కృషి చేశారు. మంత్రులు బానోత్ సుమన్, డెంకల నవీన్, యాకారాపు శ్రీకాంత్, తీవ్రంగా గాయాలైన బానోతు రాము, బొడ్డు శేఖరుల కుటుంబాలకు 2 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే వ్యక్తిగతంగా పదివేల రూపాయలు అందించారు. గాయాలైన బానోతు రమేష్, నునావత్ వీరన్నలకు రూ.50 వేలు, వ్యక్తిగతంగా రూ.2 వేలు రూపాయలను అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాంసింగ్, నాయకులు వెంకట్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, ఉపేందర్, మరిపెడ సీఐసాగర్,ఎస్సైరవి, సర్పంచులునవీన్,వెంకట్‌రమణ గ్రామస్తులు ఉన్నారు.

సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని అమలు చేయాలి

ఏఐపీకేఎంఎస్ డిమాండ్



నవతెలంగాణ-బయ్యారం

అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించి, తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి తాహసిల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మగాని సత్యం మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్రమైన కేంద్ర శాసనాన్ని తీసుకురావాలని, కేంద్రంతో పని లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా సమగ్ర శాసనసత్వం చేసి అమలకు పూలుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మిగులు ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ భూములను వ్యవసాయ కార్మికులకు పంచాలని, గ్రామాల్లో రిజిస్టర్ ద్వారా వ్యవసాయ కార్మికుల పేర్లు నమోదుచేసి గుర్తింపుకార్డులు ఇవ్వాలని పేర్కొన్నారు. పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు సంక్షేమానికి ప్రత్యేక లేబర్ డిపార్ట్మెంట్‌ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు ట్రేడ్ యూనియన్ హక్కులు కల్పించాలని, 57 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యవసాయ కార్మికునికి పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, వ్యవసాయ కార్మికుని కుటుంబాలలో పని చేస్తున్న వారందరికీ ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తూ జీవిత బీమా సౌకర్యం కల్పించాలన్నారు. వ్యవసాయ కార్మికులకు ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటి నిర్మాణానికి అవసరమైన డబ్బులను ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి వారి కుటుంబాలకు పూర్తి వైద్య సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులుపూణెం ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల కట్టయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు కత్తి అశోక్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మండల కార్యదర్శి బిల్లా కంటి సూర్యం, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య, వెంకన్న, గుడిమెట్ల శ్రీను, కొంగ భద్రయ్య, ఎస్.కె జానీ, పిడిఎల్ జిల్లా కార్యదర్శి పైన యాకయ్య, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి కె.భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీటీసీ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నేలపోగుల గ్రామానికి చెందిన మెంతన అబ్బయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 100 కేజీల బియ్యం ఎంపీటీసీ గుగ్గిల్ల నర్సయ్య అందించారు. వీరితోపాటు ఉపసర్పంచ్ ఆవుల ఎల్లమ్మ సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య, గుగ్గిళ్ళ సామిల్, గుగ్గిళ్ళ రామచంద్రయ్య, మైల ఉప్పలయ్య, గుగ్గిళ్ళ అబ్బాయిలు, జోగు ఆంజనేయులు, వడ్లకొండ సత్తయ్య, జోగురాజు, యువజన కాంగ్రెస్ నాయకులు ఆవులహరీష్, గొల్లనకొండ యాదయ్య, అబ్బసాయిలు, మెంతన సోమయ్య, ఎల్లేష్, కమ్మరి సత్తయ్య, యాదయ్య, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

జీఎంపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలో శుక్రవారం గొర్రెల మేకల పెంపకందారుల సంఘం(జిఎంపిఎస్)మండల కమీటి ఆధ్వర్యంలో జిల్లా కమీటి క్యాలెండర్‌ను తాసిల్దార్ స్వప్న, డిటి సుమన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ మండలంలోని గొర్రెకాపరులు ప్రభుత్వం నుండి వచ్చేటువంటి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు ఎక్కల రాజాబీర్, జిల్లా కమిటీ మెంబర్ బెల్లి అజయ్, మండల అధ్యక్షులు కుక్కల రాజు, కార్యదర్శి జెల్లెల్ల రవీందర్, కత్తుల రాజు, కుక్కల రమేష్, కత్తుల బిక్షపతి, గద్ద కొమురయ్య, నక్క మల్లేష్, బండి రాజు, జల్లెల్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా రంజిత్ కుమార్



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కానుగంటి రంజిత్ కుమార్ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల రంగారెడ్డి జిల్లాలో జరిగిన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలలో ఎంపిక కావడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా కానుగంటి రంజిత్ కుమార్ ఎంపిక కావడం హర్షనీయమని ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షులు మంగు జయప్రకాష్, జిల్లా కోశాధికారి తాడూరి సుధాకర్ అన్నారు. వీరి ఎన్నికకు సహకరించిన రాష్ట్ర బాధ్యులకు మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు కోరుకొప్పుల రాజు, పి.భాను ప్రకాష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న బదిలీలలో ఉపాధ్యాయులందరికీ అవకాశం కల్పించాలని, సీనియారిటీ జాబితాలో తప్పులు లేకుండా తయారు చేయాలని, ప్రిపరెన్షియల్ (మెడికల్ గ్రౌండ్) క్యాటగిరిలో తప్పుడు సమాచారం ఇచ్చే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలి



నవతెలంగాణ-లింగాలఘనపురం

విద్యార్థులు క్రీడల్లో క్రమశిక్షణ సమయపాలన పాటిస్తూ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని పప్పు వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వనపర్తి గ్రామ సమీపంలో పివిఆర్ పాఠశాలలో క్రీడా వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పాఠశాల చైర్మన్ శ్రీలత రెడ్డి, సెక్రెటరీ పప్పు వెంకట్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పప్పు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా వారోత్సవాలు మూడు రోజులపాటు జరుగుతాయని, ఇండోర్, అవుట్‌డోర్ క్రీడలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని క్రమశిక్షణతో క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు. క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని, క్రీడల వల్ల పోటీతత్వం పెరుగుతుందని తద్వారా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి వీలుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాకేష్, అశోక్, రమేష్, నరసయ్య, మంజుల పుష్పలత రాధిక శ్రీలత విజయశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను క్రీడాకారులను ఎంతగానో అలరించాయి.

కంటి పరీక్షలు చేయించుకునేలా అవగాహన పర్చాలి : కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మరిపెడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు అందచేయాలని 2వ విడత కంటివెలుగు కార్యక్రమం ఏర్పాటు చేయడంజరిగిందని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ప్రజలను కోరారు. శుక్రవారం కలెక్టర్ మరిపెడ, కురవి మండలాలలో పర్యటించి కంటి వెలుగు కార్యక్రమాన్ని స్వయంగా సందర్శించి పర్యవేక్షించారు. ముందుగా మరిపెడ మండలంలోని గిరిపురం గ్రామంలో పర్యటించి రైతువేదికలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరం ఏర్పాట్లను పరిశీలించారు. కంటి వెలుగు ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా వైద్య సిబ్బందికి నిర్దేశించిన విధంగా ఉదయం 8.30 గంటలకు కేంద్రంలో సిద్ధంగా ఉండాలన్నారు. సమయం తప్పనిసరిగా పాటించాలని ఎక్కువగా వృద్దులు వస్తున్నందున నిల్చోనీయకుండా కుర్చీలు వేసి కూర్చో పెట్టాలని పేర్లను నమోదు చేసుకొంటూ వరుస క్రమంలో పిలుస్తూ పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటికి సిబ్బందిని పంపించి పరీక్ష కేంద్రానికి వచ్చే విధంగా అవగాహన పరచాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కంటి పరీక్షలు 18 సంవత్సరాలు దాటిన వారు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చేయుంచుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహించరాదన్నారు. సుమారు 5నుండి10వేల ఖర్చుతో కూడిన ఖరీదైన వైద్యం అయినందున నిరుపేదలకు ఆర్థిక భారం కాకుండా ఉచితంగా అందించాలనే లక్ష్యంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెట్టి ప్రభుత్వం కంటి వైద్య పరీక్షలు చేయిస్తూ ప్రజల ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రజలకు తెలిపారు. వైద్య సిబ్బంది కూడా ప్రత్యేకంగా వృద్దులను ఓపికతో పరీక్షించాలని, సంతృప్తి చెందే విధంగా పరీక్షలు నిర్వహించి ప్రజల మన్నలను పొందాలన్నారు. అనంతరం కురవి మండలంలోని కందికొండ గ్రామంలోని గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి కంటి పరీక్షల నిర్వహణ తీరును వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కంటి పరీక్షలు చేయించుకునేల ప్రోత్సహించాలన్నారు. సిబ్బంది స్థానికంగా ఉండేందుకు కావలసిన భోజన వసతి సదుపాయాలను సమకూరుస్తామన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టి కంటి పరీక్షలను వందశాతం చేస్తూ విజయవంతంగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ, కురవి ఉప వైద్యాధికారులు మురళీధర్, ఉమా గౌరీ, ఎంపీడిఓలు ధన్‌సింగ్, సరస్వతి, తహశీల్దార్లు రాంప్రసాద్, ఇమ్మనియేల్ ప్రజాప్రతినిధులు, డాక్టర్‌లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కంటి వెలుగు శిబిరం సందర్శించిన జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామపంచాయతీలోని లక్ష్మిపురం గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరంను శుక్రవారం మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్ సందర్శించారు. ఈ సంధర్భంగా శిబిరంలో ఏర్పాటు చేసిన వసతులు, సౌకర్యాల పై ఎంపిడిఓను అడిగి తెలుసుకున్నారు. కంటి వెలుగుపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, కంటికి సంబంధించి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరిని శిబిరానికి తరలించి చికిత్స అందించాలని, శిబిరంలో అన్ని వసతులు కల్పించి ఎవరికి ఏ ఇబ్బంది రాకుండా చూడాలని ఎంపిడివో, సర్పంచులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్తీ కష్ణవేణి, బీఆర్ఎస్ నాయకులు బానోత్ మంత్రియ, ఎంపిడిఓ బి.వి చలపతి రావు, డాక్టర్ రామరాజు, ఆప్తోలోమిస్ట్ అశోక్, డి.ఓ కరుణ, సూపర్వైజర్ చైతన్య, సిహెచ్ఓ కళావతి, పంచాయతీ కార్యదర్శులు మోతీలాల్, భూక్యా సుధీర్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఐకేపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయిస్తా

ఆర్టీసీ డీపో కోసం సీఎం దృష్టికి తీసుకెళ్తా - పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టని అధికారులను సస్పెండ్ చేపిస్తాం - మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





నవతెలంగాణ-ఏటూర్‌నాగారంఐటీడీఏ

ములుగు జిల్లాలోని ఏటూరునాగారంకి గొప్ప చరిత్ర ఉందని, దానిని మరింత అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తానని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండల కేంద్రానికి చెందిన టీఆర్ఎస్ నాయకుడు కాకులమర్రి చిట్టిబాబు తల్లి ప్రమీలాదేవి దశదినకర్మ శుక్రవారం కావడంతో ఆకార్యక్రమానికి మంత్రి ఎర్రబెల్లి హాజరయ్యారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం టీఆర్ఎస్ జిల్లా నాయకుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏటూరునాగారంలో రోడ్లు, సైడ్ కాల్వల నిర్మాణానికి కావాల్సిన నిధులు వారం రోజుల్లో మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామన్నారు. రూపాయలు కోటి గాని రెండు కోట్లు గాని నిధులు ఇస్తామని వాటితో పనులు పూర్తి చేయించాలని స్థానిక జెడ్పీ చైర్మన్ జగదీష్, ఎంపీపీ, సర్పంచ్‌లను మంత్రి కోరారు. అదేవిధంగా ఏటూరునాగారానికి ఆర్టీసీ డిపో వచ్చేందుకు సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ములుగులో ఆర్టీసీ బస్ డిపో పనులు ప్రారంభించామని, ఏటూరునాగారంలో కూడా కావాలని తమ వంతుగా కృషి చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ వల్లనే ములుగు జిల్లా అయ్యిందని, మున్సిపాలిటి కూడా ములుగును చేయాలని ప్రతిపాదన పెట్టామని మంత్రి తెలిపారు.

పారిశుద్ధ్య పనులు చేయడం లేదా..?

ఏటూరునాగారం రోడ్లు, కాల్వలు దుర్భరంగా ఉన్నాయని, పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదా అని స్థానిక ఎంపీఓ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కుమార్, పంచాయతీ కార్యదర్శి అశోక్‌పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు సక్రమంగా లేవని, విధుల్లో నిర్లక్ష్యం ఉన్నందుకు సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ కూడా కీలక పాత్ర పోషించాలని, నిర్లక్ష్యంగా ఉంటే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని వెళ్లడించారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉండటం వల్ల పనులు ముందుకు సాగడం లేదని ఆయన మండిపడ్డారు. ఆయన వెంట జెడ్పీ చైర్మన్ జగదీష్, ఎంపీపీ అంతటి విజయ, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, రైతు సమన్వసమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సునీల్‌కుమార్, వార్డు సభ్యురాలు కనకతార, టీఆర్ఎస్ నాయకులు తాహేర్, కృష్ణారెడ్డి, బాసానిశేఖర్, పెండ్యాల ప్రభాకర్, ప్రదీప్‌బాబు, మెర్గు వెంకన్న, లక్ష్మణ్, యాదగిరి, మాజీ సర్పంచ్ చక్రంబాబు, ముత్తేష్, సర్పంచ్ జిట్ట ఈశ్వర్ పాల్గొన్నారు.

మంత్రి దృష్టికి సమస్యలు...

వెంకటాపురం : తెలంగాణ పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు శుక్రవారం ఏటూరునాగారం మండలంలో పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబల్లి దయాకర్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకటాపురం రాజకీయ పరిస్థితులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మండలంలోని వివిధ సమస్యలను ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తానని హామీనిచ్చారు.

మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి : తెలంగాణ రైతు సంఘం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్లో మిర్చి కొనుగోలు కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మార్కెట్ సెక్రెటరీ రాజేంద్రకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాజన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు సుధాకర్ మాట్లాడుతూ జిల్లాలో మిర్చి పండించిన రైతులు మిర్చి కొనుగోలు కేంద్రం లేకపోవడంతో, చిల్లర వ్యాపారుల దగ్గర అమ్ముకోవడంతో రైతులకు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. సుమారు 40 నుండి 50 దాకా చిల్లర కాంటాలు ఉండడంతో రైతులు అక్కడే అమ్ముకోవాల్సి వస్తుందని దీనివల్ల చాలా వరకు రైతులు మోసపోతున్నారని అన్నారు. ఇప్పటికే రైతులు పెట్టుబడులు పెట్టలేక వడ్డీకి తీసుకువచ్చి ఒక వైపు మిర్చి పంటలు పండక పోవడంతో రైతుల ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు. వెంటనే మార్కెట్ సెక్రటరీ గారు స్పందించి జిసిఎస్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

సీపీఐ (ఎంఎల్) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-దేవరుప్పుల

సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ 11వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా కోరారు. శుక్రవారం జనగాం జిల్లా దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం కామ్రేడ్ షేక్ బందగి స్మారక స్తూపం వద్ద జాతీయ మహాసభల కరపత్రాలను పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్‌తో కలిసి మాట్లాడారు. ఫిబ్రవరి 15 నుంచి 20 వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగుతున్నాయని, గత ఐదు సంవత్సరాలలో పార్టీ నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించుకొని, రానున్న ఐదేళ్ల కాలంలో చేయాల్సిన పోరాటాలను, కార్యాచరణను ఈ మహాసభల్లో నిర్ణయించునున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న మతోన్మాద, పెట్టుబడిదారి ఆర్థిక విధానాలు సంక్షోభం వైపు నెట్టివేశాయని తెలిపారు. వీటి ఫలితంగా దేశం ప్రజల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. 10శాతం సంపన్నుల చేతుల్లో 50శాతం పైగా సంపద పేరుకుపోయిందని తెలిపారు. ప్రపంచ శతకోటీశ్వరులలో భారత్ మూడో స్థానంలో ఉందని, తలసరి ఆదాయంలో 158 స్థానానికి పడిపోయిందని తెలిపారు. పెట్టుబడిదారుల సంపద పెరిగిపోవడానికి సామాన్యుల పరిస్థితి అగమ్య గోచరంగా మారటానికి మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలే కారణమని విమర్శించారు.8 ఏళ్లలో 11 లక్షల కోట్లు బడా పెట్టుబడిదారుల బ్యాంకు రుణాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, లౌకికవాదం, సమానత్వం, సామాజిక న్యాయం, సమైక్యస్ఫూర్తి తుంగలో తొక్కబడుతున్నాయని తెలిపారు. ఆర్ఎస్ఎస్ సంస్థలు ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొడుతున్నాయని, మతం పేరుతో ప్రజలను విభజిస్తున్నారని మండిపడ్డారు. మతోన్మాద ఫాసిస్ట్ పన్నాగాలను తిప్పి కొట్టాలని, ఫాసిజాన్ని ఓడించి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని ఆయన పిలుపు నిచ్చారు. దేశ భవిష్యత్తుని అంధకారం చేసే పాలకులని, ప్రభుత్వాలను ఎదుర్కొంటూ ప్రజల పక్షాన నిత్యం సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రజా ఉద్యమాలను నిర్మిస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాలకుపైగా పార్టీ విస్తరించిందని,బీహార్లో 12 మంది ఎమ్మెల్యేలు గెలుపొందారని, జార్ఖండ్ రాష్ట్రంలోనూ ప్రాతినిధ్యం కలిగి ఉందని తెలిపారు. దేశంలో ఫాసిస్ట్ ప్రమాదం ఉంచుకొస్తున్న తరుణంలో మారుతున్న రాజకీయ సామాజిక పరిస్థితుల్లో అనుసరించాల్సిన రాజకీయ ఎత్తుగడలను, భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయించుకునేందుకు పార్టీ మహాసభలు జరుగుతున్నాయన్నారు.ఫిబ్రవరి 15న పాట్నా నగరంలో సేవ్ డెమోక్రసీ సేవ్ ఇండియా ర్యాలీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, మహాసభలను విజయవంతం చేయాలని, ప్రజా పోరాటాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు జీడి సోమయ్య, మండల నాయకులు చింత భాస్కర్ మహారాజ్, తూర్పాటి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నైపుణ్యత పరీక్ష



నవతెలంగాణ-కన్నాయిగూడెం

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బ్యారేజ్ గోదావరి ఆవరణలో గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటుకు నైపుణ్యత పరీక్ష నిర్వహించడం జరిగిందని పిసా కో-ఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ అన్నారు. ఆయన మాట్లాడుతూఈ రోజు తుపాకులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని తుపాకులగూడెం,గుట్టల గంగారం గ్రామ గిరిజనులతో మత్స్య సహకార సంఘం ఏర్పాటు చేసి బ్యారేజ్ పైన గల గోదావరిలో చేపలు పట్టుకునే హక్కు కల్పించబడుతుందన్నారు. సొసైటీ ఏర్పాటుతో ఉచిత వలలు, చేపపిల్లలు, 70 శాతం రాయితీలతో, శీతలీకరణ యంత్రాలు, 5 లక్షల ప్రమాద భీమా లాంటి పథకాలు ప్రభుత్వం నుంచి అందుతాయన్నారు. ఏజెన్సీలో పిసా చట్టం లోని రూల్ 5 (10)డి ప్రకారంగా చేపలు పట్టే అవకాశం గిరిజనులకే ఉందన్నారు. ఈ రోజు 59 మందితో నిర్వహించిన నైపుణ్యత పరీక్షలు వలలు విసరడం, తెప్పలపై ఈదడం, ఈత కొట్టడం, వలలు అల్లడం లాంటి పరీక్షలు నిర్వహించారు. ఆదివాసీలకు మత్స్యకార సంఘాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోరంసూర్యనారాయణ,శ్రీపతి ములుగు జిల్లా మత్స్య అధికారి అవినాష్, భూపాలపల్లిజిల్లా అధికారి దుర్గం రమణయ్య, ఆత్మ చైర్మన్, జీసీసీ డైరెక్టర్ పుల్సం పురుషోత్తం, ఎంపీటీసీ నర్సక్క రాంబాబు, పొడెం బాబు తుడుందెబ్బ, బీజేపీ రామరాజు నేత, బీజేపీ మండల అధ్యక్షుడు కావిరి సంతోష్, సిబ్బంది మౌనిక, క్రిష్ణ, సొసైటీ సభ్యులు ఆలం భాస్కర్, కోరం సమ్మయ్య, పీర్ల శ్రీనివాస్, పీర్ల కేశవరావు, ఆలం సంతోష్, ఆలం నాగేశ్వరరావు, కోరం చంద్రావు పాల్గొన్నారు.

వన సంరక్షణ కోసం ప్రత్యేక కృషి

ముల్ల పొదల తొలగింపు - రహదారి వెంట హెచ్చరిక బోర్డులు

నార్త్ రేంజ్ అధికారి స్వర్ణ బాలరాజు



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

అడవుల సంరక్షణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు అటవీ శాఖ నార్త్ రేంజ్ అధికారి స్వర్ణ బాలరాజు శుక్రవారం తెలిపారు. అడవుల్లో జంతువులు సంచరించే ప్రాంతాలు, రహదారుల వెంట హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులు రోడ్లపై పడేసిన ప్లాస్టిక్ కవర్స్, బాటిల్లను సేకరించడానికి ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు.రహదారివెంట ప్రయాణికులకు ఇబ్బందులు కలవకుండా రహదారిపై వచ్చిన ముళ్ళకంపలను, చెట్ల తీగలను తొలగిస్తున్నట్లు తెలిపారు .అదే విధంగా రహదారి వెంట కోతుల సంఖ్య ఎక్కు వగా ఉన్నందున ప్రయాణికులు వాటికోసం ఆహార ధాన్యాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రత్యేకంగా వాటికోసం ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొంతమంది ప్రత్యేక సిబ్బందిని ఈ పనుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరికి అటవీశాఖ ద్వారా ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా చెక్పోస్ట్ వద్ద ఇసుక లారీల నుండి రూపాయలు 200, ప్రైవేట్ వాహనాల వద్ద 50 రూపాయలు, వసూలు చేసి అట్టి నిధులను అటవీ శాఖకు చేరవేస్తున్నట్లు తెలిపారు. ఈ నిధులతో అటవీశాఖ పరిధిలో పనిచేస్తున్న దినసరి ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 1 నుండి మేడారం మినీ జాతర మొదలుకానుండడంతో భక్తులు పాల్గొని అడవిని కలుషితం చేసే అవకాశాలు ఉన్నాయని, దానికిగాను ఒక వంట పొయ్యికి 50 రూపాయలు చొప్పున వసూలు చేసి అట్టి డబ్బులను పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. రానున్న రోజులలో అటవీ శాఖ అభివృద్ధి కోసం అనేక ప్రణాళికలు చేపడుతున్నట్లు రేంజర్ బాలరాజు తెలిపారు.

మల్లికార్జున్ కుటుంబానికి అండగా ఉంటాం

డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని కలెక్టర్‌కు ఆదేశం

లక్ష రూపాయల ఆర్థిక సహాయం - మంత్రి దయాకర్ రావు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామంలో ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన తెలంగాణ తొలి మలి దశ ఉద్యమకారుడు గజ్జి మల్లికార్జున్ కుటుంబాన్ని శుక్రవారం పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలో సామాన్య కార్యకర్తలతో సహా ఉద్యమకారులను ప్రతి ఒక్కరిని కష్టకాలంలో పార్టీ ఆదుకొని వెన్నంటి ఉంటుందని దయాకర్ రావు అన్నారు. మల్లికార్జున్ కుటుంబ పరిస్థితులను మంత్రి కేటీఆర్‌కు వివరించి పార్టీ పరంగా కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. తనవంతు సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లుప్రకటించారు.మల్లికార్జున్ కుమారులలో ఒకరికి బీటెక్ ఇంజనీరింగ్ సంబంధించి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్‌తో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. సొంత ఇల్లు లేదు అని తెలుపగా ములుగు జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి ఇల్లు మంజూరు చేయాలని ఆదేశించారు.గజ్జి మల్లికార్జున కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ములుగు జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటిసి తుమ్మల హరిబాబు, మండల అధ్యక్షులు సురపనేని సాయికుమార్, ములుగు భూపాలపల్లి రైతు సమన్వాసమితి అధ్యక్షులు పల్లపుచ్చయ్యప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, పాపయ్య పల్లె సర్పంచ్ రాకేష్, గాంధీనగరం సర్పంచ్ భూక్యా సుక్యా, లౌడియ స్వాతి వాగ నాయక్, సీనియర్ నాయకులు టి ప్రసాద్, లకావత్ చందులాల్, ,సుమలత భూక్యా టి ప్రసాద్, పసర గ్రామ కమిటీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసాచారి, వెంటపురం మండలం జడ్పీటిసి కె రుద్రమదేవి అశోక్, తాడువాయి మండలం సీనియర్ నాయకులు దిద్ది మోహన్ రావు, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి బాబర్, బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పస్రా సీనియర్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చేయూత : సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



నవతెలంగాణ-ములుగు

మృతుడి కుటుంబానికి సహాయం అందించిన ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహృదయాన్ని చాటుకున్నారు. వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన గడ్డమీది నర్సయ్య అనారోగ్యంతో ఇటీవలే మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా శుక్రవారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్ర పటానికి పూలతో నివాళులర్పించారు. ఆయన మరణం బాధాకరమని, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు.తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

కేఏటి పరీక్షలో సత్తాచాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



నవతెలంగాణ-మహబూబాబాద్

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన కేఏటి ఒలంపియాడ్ పరీక్షల్లో మానుకోట శ్రీ చైతన్య విద్యార్థులు సత్తాచాటినట్లు ప్రిన్సిపాల్ దాసరి మధు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం తమ పాఠశాలలో తమ పాఠశాలకు చెందిన ఆరో తరగతి విద్యార్థి మారినేని మానస్ వరుణ్‌కు గోల్డ్ మెడల్ నగదు పారితోషికం అవార్డు రాగా మరో 22 మంది విద్యార్థులకు బంగారు పతకాలు గుర్తింపు పత్రాలు అందజేసి అభినందించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు మ్యాథ్స్ ఫిజిక్స్ కెమిస్ట్రీలలో ఒలంపియాడ్ పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థులు సత్తా చాటినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ భార్గవి ఒలంపియాడ్ ఇన్చార్జ్ విజయశ్రీ పాల్గొన్నారు

హాత్ సే హాత్ జోడో మండల ఇన్‌చార్జ్‌గా 'గుమ్మడి'

నవతెలంగాణ-మంగపేట

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమం మండల ఇంచార్జ్‌గా మాజీ జడ్పీటీసీ గుమ్మడి సోమయ్యను ములుగు ఎమ్మెల్యే సీతక్క నియమించడం పట్ల మండల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో గుమ్మడి సోమయ్యను శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ గుమ్మడి సోమయ్య ఆధ్వర్యంలో మండల పార్టీ శ్రేణులు హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దీకొండ కాంతారావు, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెహబూబా ఖాన్, మండల ఉపాధ్యక్షులు తుడి భగవాన్ రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదాయతుల్లా, మండల సీనియర్ నాయకులు పోడెం నాగేష్, తాలూక సంపత్, బూర్గుల సతీష్, గాదె సమ్మయ్య తోట అశోక్, ఎల్‌పి కిరణ్‌లు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



గూడూరు ఎంపీడీవోగా రోజారాణి



నవతెలంగాణ-గూడూరు

గూడూరు ఎంపీడీవోగా రోజారాణిని బదిలీ చేస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కేసముద్రం మండలంలోని ఎంపీడీవోగా పనిచేస్తున్న రోజారాణిని గూడూర్‌కు గూడూర్‌లో విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మిని దంతాలపల్లి మండల కేంద్రానికి బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో రోజా రాణి శుక్రవారం మధ్యాహ్నం గూడూరు మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. సోమవారం నుండి విధుల్లో చేరనున్నట్లు తెలిసింది.

15 రోజుల్లో పీఎస్ఈ ఓటర్ల జాబితా

నూతన ఓటర్లకు ఓటర్ ఐడి కార్డుల పంపిణీ - ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ - గణతంత్ర దినోత్సవ నిర్వహణపై కలెక్టర్ శివలింగయ్య సమీక్ష

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



వచ్చే పదిహేను రోజుల్లో పిఎస్ఇ ఓటర్ల జాబితా ఫీల్డ్ వెరిఫికేషన్ వంద శాతం పూర్తి చేయాలని, పట్టణ ప్రాంతాల్లో ఓటరు ఆధార్ అనుసంధానం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నూతన ఓటర్లకు ఓటర్ ఐడి కార్డులు పంపిణీ చేయాలని, జాతీయ ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన సంయుక్త ఎన్నికల అధికారి రవికిరన్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో జాతీయ ఓటరు దినోత్సవం తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ సమీక్షించారు. ఈ సందర్భంగా వికాస్ రాజు మాట్లాడుతూ జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవ సరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, ప్రతిజిల్లాలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన సాంగును మైకుల ద్వారా వినిపించిన అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించాలని, 80 సంవత్సరాలు పైబడిన ఓటర్లను నూతన ఓటర్లను సన్మానించాలని కలెక్టర్లకు సూచించారు. జిల్లాలో ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీలో సైతం ఓటర్ దినోత్సవ వేడుకలు నిర్వహించాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ లింక్ అనుసంధానం ప్రశంసనీయంగా ఉన్నదని, అర్బన్ ప్రాంతాల్లో ప్రణాళిక రూపొందించుకొని ఆధార్ లింకేజీని ఎక్కువగా చేయాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35 వేల పోలింగ్ కేంద్రాల పరి ధిలో ఉన్న 12 లక్షల పోలింగ్ స్టేషన్లను ఎంట్రీలను బూతు స్థాయి అధికారులు వంద శాతం రాబోయే 15 రోజుల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, అవసరమైన చర్యలు తీసుకుంటూ విజయవంతం అయ్యే విధంగా ఎన్నికల అధికారులు పర్యవేక్షించాలన్నారు. రెండు ప్రాంతాల్లో ఓటర్ నమోదు ఉన్న 12 లక్షల కేసులు దాదాపు 80 శాతం మేర ఫీల్డ్ వెరిఫికేషన్ చేసే సమయంలో సమస్య పరిష్కారం అవుతుంది కాబట్టి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

88శాతం లింకేజీ పూర్తి : కలెక్టర్ శివలింగయ్య

ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పాల్గొన్న కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 87.73% ఆధార్ లింకేజీ పూర్తయిందని, రానున్న రోజుల్లో బిఎల్ఓల వారీగా రూట్ మ్యాప్ తయారు చేసి మానిటరు చేసి పురోగతి సాధించడం జరుగుతుందని, జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా విద్యార్థుల్లో చైతన్యం నింపేనందుకు వ్యాసరచన సాంస్కృతి కార్యక్రమాలు రంగోలి కార్యక్రమాలు నిర్వహిస్తామని, రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలను మేరకు అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో ప్రత్యేక శ్రద్ధ వహించి పురోగతి సాధిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మధుమోహన్, కృష్ణవేణి, రామ్ రెడ్డి, తాసిల్దారులు శ్రీనివాస్, రవీందర్, పాల్ సింగ్, ఎన్నికల డిటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ నిర్వహణపై సమీక్ష

గణతంత్ర దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లు ఘనంగా చేయాలని కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధికారులను శుక్రవారం ఆదేశించారు. కలెక్టరేట్లో కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ధర్మకంచలోని స్టేడియంలో జాతీయ జెండా ఆవిష్కరణ, ఉత్సవాలు నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, కార్యక్రమాలపై ట్యాబ్లోస్ నిర్వహించాలని సాంస్కృతిక కార్యక్రమాలు డిపా ర్ట్మెంట్ల స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ఉత్తమ ఉద్యోగుల గుర్తించి అవార్డుల కోసం పంపాలని, జనగామ జిల్లా కీర్తి ప్రతిష్టలు పెంచేలా పకడ్బందీగా గణతంత్ర ఉత్సవాలు నిర్వాహనకు అందరూ కలిసి పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు మధుమోహన్, కృష్ణవేణి, డిఆర్డిఓ పిడి రాంరెడ్డి, సిపిఓ ఇస్మాయిల్, డిపిఓ వసంత, డిఏఓ వినోద్ కుమార్, ఎంపీడీఎల్సిఎస్సి వేణుమాధవ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ములుగు : జిల్లాలో రాబోయే 15 రోజుల్లో ఓటరు జాబితాలో ఉన్న పిఎస్ఈ ఎంట్రీలు వంద శాతం ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తయ్యేలా జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి. రవికిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌లతో జాతీయ ఓటర్ దినోత్సవం, పిఎస్ఈ ఎంట్రీ ధృవీకరణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, ఓటర్ ఐడితో ఆధార్ అనుసంధానం ప్రక్రియ పై వీడియో సమావేశం ద్వారా సమీక్షించగా, ములుగు కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, నూతన ఓటర్‌లను సన్మానించుకోవాలని కలెక్టర్‌లకు ఆయన సూచించారు.ఎన్నికల కమిషన్ అందించే ఓటరు పాటను స్థానిక కేబుల్ చానెళ్లలో, సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని సూచించారు. ఈ సంవత్సరం ఓటరు దినోత్సవం యొక్క థీమ్ నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ దీని ప్రకారం ప్రతి ఒక్కరు ఎన్నికల సమయంలో ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీ లో సైతం ఓటరు దినోత్సవం వేడుకలను నిర్వహించి ప్రతిజ్ఞ చేయించాలని ఆయన సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ లింకేజ్ అనుసంధానం ప్రశంసనీయంగా ఉన్నదని, అర్బన్ ప్రాంతంలో ప్రణాళిక రూపొందించుకొని ఆధార్ లింకేజ్ ఎక్కువగా చేయాలనీ అధికారులను ఆయన సూచించారు.జిల్లాలో నూతనంగా ఓటరు నమోదు చేసిన అభ్యర్థులకు ఓటరు కార్డులు పోస్టల్ శాఖ ద్వారా ఓటర్లకు చేరే విధంగా జిల్లా స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

80శాతం లింకేజీ పూర్తి : కలెక్టర్ క్రిష్ణ అధిత్య

జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ, జిల్లాలో 80 శాతం ఆధార్ లింకేజ్ పూర్తి అయిందని, రానున్న రోజుల్లో బిఎల్ఓల వారీగా రూట్ మ్యాప్ తయారు చేసి మానిటర్ చేసి పురోగతి సాధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లకు కొత్త ఏపీక్ కార్డులను పోస్టు ద్వారా పంపించడం జరిగిందన్నారు. భారత ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను జిల్లాలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు.ఈ వీడియో సమావేశంలో డిఆర్ఓ రమాదేవి, ఎలక్షన్ డిటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆకస్మిక పర్యటన

ఏటూరునాగారంకు తగినన్ని నిధులు - సీఎం కేసీఆర్ ఆదేశంతో ప్రత్యేక దృష్టి - ఏటూరునాగారంలో పారిశుద్ధ్య పనులపై తీవ్ర అసంతృప్తి

గ్రామ పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులపై ఆగ్రహం - నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు

రోడ్లు, సైడ్ డ్రైయిన్స్ నిర్మాణం కోసం ప్రత్యేక నిధులు కేటాయించిన మంత్రి ఎర్రబెల్లి - గట్టమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ములుగు





ములుగు జిల్లా ఏటూరునాగారంకు త్వరలోనే ఆర్టీసీ డిపో మంజూరు చేయనున్నట్లు, అలాగే, గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు నీటి కాలువలు, పారిశుద్ధ్య నిర్వహణ కోసం తగినన్ని నిధులు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. అయితే, గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణపై మాత్రం ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం ఏటూరునాగారంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన మంత్రి, గ్రామ పంచాయతిని ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను స్వయంగా చూశారు. పంచాయతీ అధికారులు, సర్పంచ్, వార్డు సభ్యులను పిలిచి వారితో చర్చించారు. ఎక్కడ చూసినా చెత్తా చెదారం ఎందుకు ఉందని నిలదీశారు. అద్దంలా రోడ్లు మెరవాలని, గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. గ్రామ కార్యదర్శి సహా, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిపిఓతో మాట్లాడి ఆదేశించారు. గ్రామ కార్యదర్శి పనితీరు, పారిశుద్ధ్య నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోవారం రోజుల్లోగా గ్రామంలో పరిశుభ్రతను పెంచాలని, ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఒక వైపు రాష్ట్రంలోని గ్రామాలు దేశంలోనే ఉత్తమంగా అవార్డులు దక్కించుకుంటుంటే ఏటూరునాగారం గ్రామంలో ఇందుకు భిన్నంగా ఉండటం సరికాదని చెప్పారు. మరికొద్ది రోజుల్లో పరిస్థితులు మెరుగుపడాలని మంత్రి ఆదేశించారు. కాగా సీఎం కెసిఆర్ గారి చొరవ వల్ల ములుగు జిల్లా అయిందని, అభివృద్ధికి ఆస్కారం ఏర్పడిందని చెప్పారు. వరదల సమయంలో సీఎం కెసిఆర్ ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. సీఎం ఆదేశానుసారం ములుగు జిల్లాతో పాటు, ఏటూరునాగారం గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ముందుగా గట్టమ్మ దేవాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రితో పాటు ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

అంధరహిత రాష్ట్రంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం


మధ్యాహ్నం భోజనం అందించడానికి దాతలు ముందుకు రావాలి

ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



సీఎం కేసీఆర్ రాజకీయ కోణంలో కాకుండా, ప్రజల క్షేమమే ధ్యేయంగా దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పలు ప్రజాహిత వ్యవహరిస్తూ, అంధరహిత రాష్ట్రంగా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో సర్పంచ్ జక్కుల పర్శరాములు అధ్యక్షతన పీహెచ్సీ వైద్యులు డాక్టర్ ప్రణీత అధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం సర్పంచ్ జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కంటి వెలుగు రెండవ విడతలో100 రోజుల్లో భాగంగా1 కోటి 50 లక్షల మందికి కంటి పరీక్షలు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్లు మంజూరు చేసిందన్నారు. కంటి పరీక్షలు నిర్వహించిన వెంటనే అక్కడిక్కడే రీడింగ్ గ్లాసెస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రతి గ్రామంలో కంటి వెలుగు శిబిరాల ఏర్పాటు ఉంటుందన్నారు.ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు అంకిత భావంతో పని చేయాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద ఐ-స్క్రీనింగ్ పథకం కాబట్టి దీనిని దిగ్విజయం పూర్తి చేస్తే గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నందు మన రాష్ట్రం నమోదు అవుతుందని తెలియజేశారు. దేశంలో అందరికి కనువిప్పు కలిగే విధంగా కంటి వెలుగు కార్యక్రమం పూర్తి చేస్తే గుర్తింపు తప్పక వస్తుందన్నారు. కాగా వైద్య సిబ్బందికి మధ్యాహ్నం భోజనం అందించడానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ రవి, ఏఎంసీ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపిటిసి నెలమంచ శైలజ అజయ్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ చట్ల యాకయ్య, ఎన్నకూస రాం నర్సయ్య, పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్, గ్రామ శాఖ కార్యదర్శి జూలుకుంట్ల రాజశేఖర్ రెడ్డి, యూత్ నాయకులు ఏల్లా గౌడ్, బొంకూరి దయాకర్, మహేష్, వైద్య సిబ్బంది మంజుల, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

గొర్ల కాపరులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గొర్రెల, మేకల పెంపకందార్ల జిల్లా కార్యదర్శి సాదం రమేష్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో సీఐ ఆలే రాఘవేందర్ ఆధ్వర్యంలో గొర్రెల మేకల పెంపకదార్ల సంఘం (జీఎంపీఎస్) 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గొర్రెలు, మేకల పెంపకందార్ల సమస్యలను పరిష్కరించాలని జీఎంపీఎస్ సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని రమేష్ డిమాండ్ చేశారు. గొర్ల కురుమల ఐక్యతను చాటే తీరుగా ముందుండి జీవకాపరుల సమస్యల పరిష్కారానికి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్ష, కార్యదర్శులు మేకల మల్లేశం, మాదరబోయిన కర్ణాకర్, పెద్ది వెంకటయ్య, గుంటి రాజయ్య, కొన్నే బిక్షపతి, బండారి పరమేష్, బిక్షపతి, బియ్య గట్టయ్య, రవి, బండారి యాదగిరి, ఐలయ్య, కొమరయ్య, కోటిలింగం, మేకల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

శ్రీను కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రానికి చెందిన నేలమర్రి శ్రీను కుటుంబాన్ని శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.బయ్యారంలో ఎటువంటి శుభకార్యాలు, పరమపదింపులకు డప్పు వాయిస్తూ అందరికీ సుపరిచితంగా స్నేహపూర్వకంగా ఉండే వ్యక్తి ఆకస్మాత్తుగా ఆరోగ్యం దెబ్బతిని మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాత గణేష్ వారిని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ జిల్లా మెంబర్ కొండ్రెడ్డి సోమిరెడ్డి, మండల నాయకులు బానోతు శ్రీను, టౌన్ అధ్యక్షులు చేపల వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు తులికిపాటి నాగేందర్, నాయకులు చెరుకుపల్లి నరసయ్య, మూడు చిన్న వీరన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు బరిగల ఉపేందర్, నెమలి రఘు తదితరులు పాల్గొన్నారు.





పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు

నవతెలంగాణ-వాజేడు

తెలంగాణ ప్రభుత్వం వెంటనే పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వాజేడు మండల కేంద్రంలో జరిగిన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం టీఏజీఎస్ వాజేడు మండలం మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీలో ఆదివాసుల చట్టాలను హక్కులను హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీరుతో ఆదివాసుల అస్తిత్వం మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. దశాబ్దాల కాలం నుండి వున్న పోడుభూమి సమస్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడితే పట్టాలు ఇస్తానని నమ్మ బలికి నేటికీ పోడుపట్టాలు ఇవ్వకుండా ఆదివాసులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. వెంటనే సాగులో ఉన్న పోడు సాగుదారులందరికీ పట్టాలి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాజేడు మండలంలో గత ప్రభుత్వాలు శంకుస్థాపన చేసి నేటికీ ప్రారంభానికి నోచుకోక నిలిచిపోయిన మోడీకుంట వాగు ప్రాజెక్టు పనులను వెంటనే చేపట్టి మండలంలో నీటి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. భద్రాచలం ములుగు జిల్లాల నుండి వాజేడు మండల కేంద్రానికి మండల కేంద్రం నుండి టేకులగూడెం వరకు ప్రయాణికుల కొరకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ యాజమాన్యానికి కోరారు. ఏజెన్సీలో చట్టాలను రద్దు చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న రాజ్యాంగ ఉల్లంఘన చర్యలకు వ్యతిరేకంగా ఆదివాసీ ప్రజలంతా సంగటిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. ఆదివాసులంతా సంఘటితంగా పోరాటాల ద్వారా ఏజెన్సీ చట్టాలను కాపాడుకోవాలని, ఆదివాసులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సర్యం కోటేశ్వరరావు, ములుగు జిల్లా కార్యదర్శి దబ్బకట్ల లక్ష్మయ్య, మండలం నాయకులు దామోదర్ కృష్ణబాబు, సౌమ్య రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ పీవో అంకిత్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-ములుగు



ములుగు మండలంలోని జాకారం వైటిసి కేంద్రంలో శిక్షణ పొందుతున్న యువతి యువకులకు ఇస్తున్న శిక్షణను శుక్రవారం ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ అంకిత్ ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం శిక్షణ తీసుకునే గిరిజన నిరుద్యోగ యువతి యువకులను నేరుగా వారినీ శిక్షణ ఏ విధంగా ఉంది అని వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకోనీ నిరుద్యోగ యువతీ యువకులు చెప్పిన సమాధానాలు విని సంతృప్తి వ్యక్తం చేసి అభినందించారు.అలాగే శనివారం జరగపోయే జాబ్ మేలకు ఏజెన్సీ ప్రాంతంలో నుంచి అధిక సంఖ్యలో యువతి యువకులు వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

వినియోగదారుల ప్రయోజనాలకే ట్రాయ్

రాష్ట్ర సభ్యురాలు కళ్లెపు శోభారాణి

నవతెలంగాణ-ములుగు



టెలికాం వినియోగదారుల ప్రయోజనాలు కాపాడేందుకే ట్రాయ్ కృషి చేస్తుందని ట్రాయ్ కాగ్ తెలంగాణ రాష్ట్ర సభ్యురాలు కళ్ళెపు శోభా రాణి అన్నారు.శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని మహర్షి డిగ్రీ కళాశాల కాన్ఫరెన్స్ హల్ లో టెలికాం వినియోగదారులకు, ప్రజలకు, విద్యార్థులకు టెలికాం సంబంధిత వినియోగాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర టెలికాం రెగ్యులేటరీ అధారిటీ ఆఫ్ ఇండియా ట్రాయ్ కాగ్ సభ్యురాలు కల్లెపు శోభారాణి హాజరై మాట్లాడారు.ప్రపంచంలోనే టెలికాం రంగంలో భారతదేశం రెండవ స్థానంలో ఉందని,మొబైల్ వినియోగ దారులు టెలికాం సంస్థల నుండి ఉత్తమ సేవలు పొందేలా ఈ తరహా సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొబైల్ నెంబర్ పోర్టబిలిటీ పత్రాన్ని 2006లో తీసుకురావడం జరిగిందని, ఇప్పటివరకు 48 కోట్ల మంది వినియోగ దారులు వినియోగించుకున్నారన్నారు.అలాంటి కాల్ మొబైల్ వినియోగదారులకు ప్రధాన సమస్యగా మారడాన్ని ట్రాయ్ గుర్తించి 1909 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి అలాంటి వారిపై ఫిర్యాదు చేస్తే ఆ నెంబర్ బ్లాక్ చేస్తామని అన్నారు. 2025 నాటికి అందరూ బ్రాడ్ బ్రాండ్ కలిగి ఉండేలా దేశ వ్యాప్తంగా 6 లక్షల గ్రామాల్లో అంతర్జాల సేవలు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.టెలి మార్కెటింగ్ కాల్స్‌ను అడ్డుకోవడానికి డు నాట్ డు (డిఎన్డి)అనే యాప్‌ను డౌన్ లోడ్ చేసి అందులో తమ నెంబర్ ను నమోదు చేసుకుంటే అనవసర వ్యాపార సంస్థల కాల్స్ రావని అన్నారు.ప్రతి ఒక్కరు టెలికాం రంగంలో పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం అందరికీ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ డిపిఎం గోవింద్ చౌహాన్, నవభారతి మండల సమాఖ్య ఏపిఎం ఎ.రవి, వివిధ టెలికాం సంస్థల ప్రతనిధులు, ఎన్జీఓ ప్రముఖులు, ప్రజలు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కొత్తగూడ



కొత్తగూడ మండల ప్రజలందరూ ఆర్టీసీ అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ విజయ మాధురి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సర్పంచ్ మల్లెల రణధీర్ అధ్యక్షతన ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేయడం ప్రమాదకరమన్నారు. ఆర్టీసీల్లో ప్రయాణం చేయడం వలన గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమన్ రెడ్డి, ఆర్టీసీ సిబ్బంది రవీందర్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర

అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందజేసిన ఉపకరణాలను సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని సర్పంచులు జలగం లక్ష్మి, సుదగాని యాదలక్ష్మీ అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నవంగర, పోచంపల్లి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలకు బరువు, ఎత్తులను కొలిచే యంత్ర ఉపకరణాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ లబ్ధిదారుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పాకనాటి ప్రతాపరెడ్డి, సూపర్వైజర్లు కవిత రెడ్డి, జలగం సునీత, పంచాయతీ కార్యదర్శి గీత, అంగన్వాడీ టీచర్లు నీలవేణి, అంగన్వాడీ సిబ్బంది రేణుక తదితరులు పాల్గొన్నారు.





కంటి వెలుగులో సెకండ్ ఏఎన్ఎంల నిరసన

నవతెలంగాణ-గూడూరు

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎమ్‌లకు పని భారం తగ్గించాలని నల్ల బ్యాడ్జీలతో ఏఎన్ఎంలు తీగలవేణి గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కంటి వెలుగు కార్యక్రమంలో నిరసన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా సెకండ్ ఏఎన్ఎంలకు పని భారం పెరగడంతో పలుమార్లు ఉన్నత స్థాయి అధికారులకు పలు వినతులు అందజేశారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న వారు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆయా సబ్ సెంటర్లలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలో ఎప్పటికప్పుడు రోజువారీగా 32 రకాల సేవలను ఆన్లైన్ చేయాలని, రోజువారీగా విధులు నిర్వహించాలని, విధి నిర్వహణలో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తీగల వేణి ఏఎన్ఎం శోభ, బొల్లపల్లి ఏఎన్ఎం కళావతి, రాజన్న వల్లి ఏఎన్ఎం వసుంధర, గూడూరులో ప్రమీల రజితలు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.

పంటలలో జీవన ఎరువులను వినియోగించాలి



నవతెలంగాణ-గార్ల

రైతులు తమ పంటలలో రసాయన ఎరువులపై పెట్టుబడి తగ్గించి జీవన ఎరువులను వినియోగించాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు సూచించారు.మండలంలోని పలు గ్రామాలలో వ్యవసాయం వరి పంట క్షేత్రాలను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు సాగులో సాంకేతిక సలహాలు, సూచనలు విధిగా పాటించాలని అన్నారు. ఈ భూములలో భాస్వరం అధిక మొత్తంలో నిల్వ ఉండి మొక్కకు అందుబాటులో స్థితిలో కరగకుండా పేరుకుపోయి ఉందని దానిని కరిగించి మొక్కకు లభ్యమయ్యే స్థితిలో తీసుకురావడానికి ఎకరానికి పాస్ఫో బ్యాక్టీరియా ఒక లీటరు మరియు సూడోమోనాస్ 2 కేజీల చొప్పున జీవన ఎరువులను ఇసుకలో కలుపుకుని చల్లుకోవాలని చెప్పారు.రైతులు లాభసాటి పంటలపై అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వం అయిల్ ఫామ్ సాగుకు మంచి రాయితీ అందిస్తుందని డ్రిఫ్ట్ సౌకర్యానికి, నాలుగు సంవత్సరాల అంతర పంట సాగుకు మంచి రాయితీ అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఇవో నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరుని దర్శించుకున్న వద్దిరాజు కుటుంబం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం, ఇనుగుర్తి మండలాలలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండి ఆయురారోగ్యాలతో పాడిపంటలు చల్లగా ఉండి పంటలు ప్రజలందరూ పంటలు పండించుకోవాలని కేసముద్రం, ఇనుగుర్తి మండల ప్రజల తరవున వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న యం.పి వద్దిరాజు రవిచంద్ర కోరారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ ఖమ్మం టిఆర్ఎస్ సభకు కేసముద్రం మండలం నుంచి అధిక సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారని, రాబోయే రాబోయే రోజులలో కేసముద్రం మండల అబివృద్ధి చేసిన పార్టీకే పగ్గాలు చేపట్టాలని, బీఆర్ఎస్ పార్టీని కేసముద్ర మండల ప్రజలు అధిక సంఖ్యలో ఆదరించాలని, అంతేకాకుండా రాబోయే రోజులలో ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి ఆహర్నిశలు కృషి చేస్తానని, ప్రాంతాల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని వెంకటేశ్వరుని దర్శించుకున్నాని ఆయన తెలిపారు

మూర్ఛ వ్యాధితో యువకుడు మృతి

నవతెలంగాణ-గార్ల



మూర్ఛ వ్యాధికి గురై సొమ్మసిల్లి పడిపోయి యువకుడు మృతి చెందిన విషాద సంఘటన మండల కేంద్రంలోని జీవంచి పల్లిలో శుక్రవారం జరిగింది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం జీవంచి పల్లికి చెందిన పిడమర్తి నరేష్(26) అనే యువకుడు పెయింటర్‌గా, ఫోటో గ్రాఫర్ కూలీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంత కాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నాడు. శుక్రవారం తెల్లవారు జామున బహిర్భుమికి వెళ్లి మూర్ఛ వ్యాధితో సొమ్మసిల్లి పడిపోగ వెంటనే గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా అప్పటికే యువకుడు మృతి చెందాడు. యువకుడికి భార్య, 25 రోజుల కుమారుడు ఉన్నారు. నరేష్ మృతదేహం పై భార్య కుటుంబ సభ్యులు పడి రోధిస్తున్న తీరు పలువురిని కంట తడి పెట్టించింది.

నరేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి...

మూర్ఛ వ్యాధితో బాధపడుతూ మరణించిన పిడమర్తి నరేష్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన నరేష్ గత పది సంవత్సరాల నుండి పెయింటర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని నరేష్ భార్య బాలింత, 25 రోజుల కుమారుడు ఉన్నాడని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

వెంకటాపురంలో గంజాయి కలకలం

నవతెలంగాణ-వెంకటాపురం

వెంకటాపురం మండల శుక్రవారం కేంద్రంలో గంజాయి పట్టివేతతో కలకలం రేపింది. ప్రత్యక్ష సాక్షులు కథనం మండల కేంద్రంలో వెంకటాపురం-వాజేడు ప్రధాన రహదారి పక్కనేవున్న ఓ బేకరి సమీపంలో కొందరు యువకులు హడావుడిగా హంగామా చేయడంతో స్థానికులకు అనుమానం రావడంతో పోలీసులకు సమాచారాన్ని అందించారు. దీంతో గంజాయి రాయుళ్లకు అనుమానం రావడంతో ఓ వ్యక్తి బేకరీ సమీపంలో నల్ల సంచిని విడిచి పెట్టి వెళ్లే ప్రయత్నం చేశారు. స్థానిక ఎస్సై అశోక్, పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని బ్యాగును పరిశీలించారు. అబ్యాగులోప్లాస్టిక్ కవర్లో ఉన్న పౌడర్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అసంచిలో ఉన్న కవర్లో ఉన్నది గంజాయిగా ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు రావడంతో బ్యాగును అక్కడే విడిచి పారిపోయే ప్రయత్నం చేసినప్పటికీ అందులో కొందరిని అదుపులో తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. గత కొంత కాలం మండలంలో యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. శుక్రవారం మండల కేంద్రంలో కొందరు యువకులు ప్రధాన రహదారి పక్కనే గంజాయి జీవించేందుకు ప్రయత్నం చేస్తుండగా స్థానికుల సమాచారంతో పోలీసులు తనిఖీల్లో గంజాయి పట్టుబడటంతో ఈ ఆరోపణలు నిజమని బలం చేకూరుతుంది. గంజాయి విక్రయాలు చెడుతున్న వ్యక్తులు ఎవరు..? మండలంలో మత్తుకు బానిసలుగా మారుతున్న వ్యక్తుల వివరాలు సేకరించి యువత మత్తుకు బానిసలు కాకుండా పోలీసులు విచారణ నిర్వహించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



తీరు మారని 'కుడా' అధికారి

నవతెలంగాణ-హన్మకొండ

ఏదైనా వ్యక్తిగత పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన వారి సమస్యలు విని పరిష్కరించాల్సిన ప్రభుత్వ అధికారుల తీరు ఇంకా మారటం లేదు. గురువారం వరంగల్ ఏనుమాములకు చెందిన మహమ్మద్ సుల్తాన్ అనే వ్యక్తి హన్మకొండలోని కూడా కార్యాలయంలో తన వ్యక్తిగత పని నిమిత్తమై వచ్చాడు కుడా కార్యాలయంలో పనిచేస్తున్న జెపిఓ శంకర్ అధికారిని తనకు మాస్టర్ ప్లాన్ చూపించమని కోరగా అందుకుగాను ఆ అధికారి మహమ్మద్ సుల్తాన్‌ను నానాదుర్భాషలాడి చంపుతా చీరుతా అని దుర్భాసలాడి తనని బెదిరించాడని బాధితుడు వాపోయాడు. ఈ విషయంపై మహమ్మద్ సుల్తాన్ కూడా వైస్ చైర్మన్‌కి జెపిఓ శంకర్ పైన లిఖితపూర్వక ఫిర్యాదు చేసి అతనిపైన శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా తనని చంపుతా అని బెదిరించాడని తనకు ప్రాణ హాని ఉందని జేపీవో శంకర్ పైన హనుమకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై పోలీసులు ఏం చేస్తారో వేచి చూడాలి.

ప్రతీ ఇల్లు విద్యుత్ మీటర్‌తో ఉండాలి : ఏడీఈ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలం లోని దామెర గ్రామాన్ని శుక్రవారం హనుమకొండ సర్కిల్ హౌస్ ఏడీఈ అశోక్ సందర్శించి గ్రామస్తులతో ఈ సందర్భంగా అన్నారు. గ్రామంలో కరంటు చోరీలకు పాల్పడద్దని అన్నారు. అలాగే ఎస్సీలు ముఖ్యంగా మీటర్లను తప్పనిసరిగా కనెక్షన్ చేయించుకోవాలని సూచించారు. ఎస్సీలు ఎస్టీలు కులం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రూ.850లు డిపాజిట్ కడితే, వెంటనే మీటర్‌తో పాటు కనెక్షన్ ఏర్పాటు చేస్తామని అన్నారు.ప్రజలు కరెంటు చోరీలకు పాల్పడితే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వెంటనే మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. బావుల దగ్గర మోటార్లు స్టార్టర్లకు ఎలాంటి ప్రాబ్లం రాకుండా కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఏఈ లక్ష్మణ్ నాయక్, స్వామి నాయక్, లైన్మెన్ బాల రాజు, గ్రామ సర్పంచ్ చల్ల రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ గొర్రె ఆదాం గ్రామస్తులు పాల్గొన్నారు.

సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-నడికూడ

పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో జడ్పీటీసీ నిధుల నుండి రూ.3.25లక్షల వ్యయంతో చేపడుతున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను జడ్పీటీసీ కోడెపాక సుమలతకరుణాకర్, స్థానిక సర్పంచ్ రావుల సరితరాజిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివరెడ్డి, ఉప సర్పంచ్ అల్లే ఓదెలు, వార్డ్ సభ్యులు నీరటి ఐలయ్య, పిఎ సిఎస్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కోడెపాక కిషన్, మార్క తిరుపతి గౌడ్, నరహరి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి : ఎస్సై

నవతెలంగాణ-ఖానాపురం



యువత అన్ని రంగాల్లో రాణించాలని స్థానిక ఎస్సై పిట్టల తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా భారతవిద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖానాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ నూతన క్యాలెండర్ ని ఎస్సై ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత అన్ని రంగాలలో ముందు ఉండాలని, విద్యార్థులు మంచి లక్ష్యాలను ఎంచుకొని బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. తల్లిదండ్రులకు, గురువులకు, చదివిన కళాశాలకు గొప్ప పేరుని తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఈ దేశానికి పునాది లాంటి వారని, చదువుతో పాటు సమాజాన్ని కూడా చదవాలన్నారు. యువత రాజకీయాల్లో రాణించాలని, ప్రజలకు సేవ చేయడానికి యువత ఎప్పుడు ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్, ప్రశాంత్, రాకేష్, మహేష్, తిరుపతి తరుణ్‌లు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీకి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి దేవు సాంబయ్య తల్లి దేవులక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. బాధిత కుటుంబాన్ని శుక్రవారం బీజేపీ రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయనవెంట జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకష్ణ, ఎర్ర రాకేష్‌రెడ్డి, మండల కార్యదర్శిరవి, సుమన్, సంజీవరావు పాల్గొన్నారు.

కిడ్నాప్ కేసులో నిందితుని అరెస్ట్

నవతెలంగాణ-కాశిబుగ్గ



ప్రేమ పేరుతో మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేసి అత్యాచారం చేసిన నిందితున్ని పోలీసులు అరెస్టు చేశారు. ఏనుమాముల పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నిందితుని వివరాలను మామునూరు ఏసిపి నరేష్‌కుమార్ వెల్లడించారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని బాలాజీ నగర్ కు చెందిన శీలపాక బన్నీ (19) అదే ప్రాంతానికి చెందిన మైనర్ బాలికను ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసి తీసుకెళ్లి బలవంతంగా వివాహం చేసుకోవడమే కాకుండా ఆమెపై అత్యాచారం జరిపినట్లు తెలిపారు. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితుడు బన్నీని అరెస్టుచేసి కిడ్నాప్, అత్యాచారం, ఫోక్సోచట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఏసిపి తెలిపారు. ఈసమావేశంలో సిఐ చేరాలు, ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలంలోని చింతలపల్లికి చెందిన ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్, కరీంనగర్ జిల్లా 'నవ తెలంగాణ' స్టాఫ్ రిపోర్టర్ కుడుతాడి బాపూరావు తండ్రి రాజేశ్వరరావు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు కుటుంబాన్ని సందర్శించి,పరామర్శించారు. వారితో పాటు బలే రావు మనోహర్ రావు, జెండా రాజేష్, గుండెకారి రంగారావు, హింగే శివాజీ, హింగే భాస్కర్, తెలంగాణ వాణి ఎడిటర్ సంపత్ కుమార్,సుకినే సుధాకర్, రామారావు, కుడితాడి రాజు, సుధాకర్ రావు,సంతాజీ, నాగేశ్వరరావు, రవీందర్, నర్సింగం, చత్రపతి, బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులను బీజేపీలో చేర్చలేరు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని సర్వపూర్ గ్రామ వార్డు సభ్యుల దగ్గరికి రెండు రోజుల క్రితం మాట్లాడుతామని వచ్చి వారికి బలవంతంగా బీజేపీ కండువా కప్పి బిఆర్ఎస్ నుండి బీజేపీలోకి వచ్చారు అని పత్రిక ప్రకటన ఇచ్చిన బీజేపీ నాయకులు. దానిని ఖండిస్తూ అందులో సర్వపూర్ గ్రామ వార్డ్ సభ్యులు అయినటువంటి తోగరు చంద్రమౌళి, చౌల్ల చంద్రకళ, బోగి కొమురయ్య, బోగి స్వరూప,మోరే శ్రీవిద్య, మోరే లత లు మేము బీజేపీ పార్టీలో కి వెళ్ళలేదు మేము బిఆర్ఎస్ పార్టీ లోనే పరకాల నియోజకవర్గ అభివద్ధి ప్రధాత శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డ వెంటే ఉంటామని బిఆర్ఎస్ నడికూడ మండలపార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి శుక్రవారం సర్వపూర్ గ్రామంలో సర్పంచ్ భోగి శ్రీలత రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి గణపతి రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేయాలని ఎలాంటి సమస్యలున్న మా దష్టికి రావాలని పార్టీ నాయకులంతా సమన్వయంతో ముందుకు పోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి, ఎంపీటీసీ మేకల సతీష్, గ్రామ కమిటీ అధ్యక్షులు తోగరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దండు సాంబయ్య, కౌకొండ గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కెర రాజు, కార్యదర్శి నాగరాజు బిఆర్ఎస్ నాయకులు బోగి కొమురయ్య, చౌల్ల రామారావు, దండు బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాలవికాస పథకాలు స్ఫూర్తిదాయకం : మంత్రి ఎర్రబెల్లి

- రాష్ట్రమంతా పథకాలు అమలు చేస్తున్న కేసీఆర్
- ఘనంగా బాలవికాస పీడీటీసీ 20వ వసంతోత్సవాలు

నవతెలంగాణ-కాజీపేట

బాలవికాస సంస్థ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి, గ్రామీణ ప్రాంతాల అభివద్ధికి, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు రాష్ట్రమంతట అవుతున్నాయని, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. విశ్వవిఖ్యాత విజ్ఞాన వికాసానికి కేంద్ర బిందువుగా విరజిల్లుతున్న బాలవికాస పీపుల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ 20 వసంత ఉత్స వాలు వేడుకలను బాలవికాస కార్యాలయం నందు బాలవికాస వ్యవస్థాపకులు బాలతెరిస్సా అంద్రే జింగ్రస్ అధ్యక్షతన శుక్రవారం జరిగాయి. మనదేశాల నుండి ప్రతినిధులు, బాలవికాస కార్యకర్తలు వందలాదిగా హాజరై వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ చీఫ్ ఎమ్మెల్యే దాస్యం వినయ్భాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, నగర మేయర్ గుండు సుధారాణి, రాజ్యసభ సభ్యులు బండ ప్రకాష్, వరంగల్ బిషప్ ఉడుముల బాల హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ బాలవికాస సంస్థ ప్రారంభమైన నాటి నుండి నేటివరకు అనేక పథకాలు అమలు చేస్తూ అ మలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. బాలవికాస ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాల నుండి అమలవుతున్న పథకాలు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రమంతట పథకాల అమలవుతున్నాయన్నారు.

అనంతరం చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలో తమ నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లకు ముఖ్య నాయకులకు త్వరలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బాలవికాస పథకాలు దేశమంతటా పేద ప్రజలకు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల వికాస డైరెక్టర్ సింగారెడ్డి శౌరిరెడ్డి, వివిధ దేశాల నుండి హాజరైన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తాం : ఎమ్మెల్సీ బండ ప్రకాష్



నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్రంలోని మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్సీ బండ ప్రకాష్ అన్నారు. శుక్రవారం హనుమకొండలోని తన క్యాంప్ ఆఫీస్‌లో ఈ నెల 30న జరుగు మత్స్యకారుల జిల్లా సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మత్స్య కారులు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కరించు కోవడానికి ఒక వేదికగా ఈ సదస్సు జరుపాలని నిర్వాహకులకు సూచనలు చేసారు. కార్యదర్శి లెల్లల బాల కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మత్స్య సోసైటికి రూ.10 లక్షలు ఆర్థిక సహాయం అందించేందుకు, వచ్చే బడ్జెట్ లో మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్య కారుల సంక్షేమం కోసం రూ.5వేల కోట్లు కేటాయించాలని, 50 ఏళు నిండిన మత్స్యకారులకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని, ఈ సదస్సులో తీర్మానం చేయనున్నామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో, గ్రేటారు వరంగల్ పరిధిలోని కార్పొరేషన్ డివిజన్లలో అధునాతనమైన చేపల మార్కెట్ల నిర్మించాలని, అలాగే వరంగల్ మహానగరంలో 10 ఎకరాల స్థలం కేటాయించి రూ.50 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన హెూల్ సేల్ చేపల మార్కెట్ను నిర్మించాలని తీర్మానం చేయబోతున్నామని గొడుగు వెంకట్ తెలిపారు. ఇందుకోసం జనవరి 30న ఉదయం 11 గంటలకు హనుమకొండ లోని ఆర్ట్స్ అండ్‌సైన్స్ కాలెజీ ఆడిటోరియంలో జరుగుతున్నా జిల్లా సదస్సుకు పెద్దసంఖ్యలో అన్ని మత్స్య సోసైటీలు భాగస్వాములై జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షులు నిమ్మల విజేందర్, సానబోయిన అశోక్, భీంపెల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

డిఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలి : డీటీఎఫ్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

డిఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కేఎల్ ఎన్ రెడ్డి కాలనీ, హనుమకొండలోని డిటిఎఫ్ కార్యాలయంలో డిటిఎఫ్ హనుమకొండ మండల శాఖ సమావేశము మండల అధ్యక్షుడు జి.మధుమురళి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్ హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రావలసిన నాలుగు డి ఏ ల (కరువు బత్తెం) బకాయిలను వెంటనే విడుదల చేయాలని, 2020 పిఆర్సీ ఏరియర్స్ ను (18 వాయిదాలు)ప్రతి నెలా విడుదల చేయాలని, ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న పీఆర్సీ ఏరియర్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఈ కుబేర్ లో ఉన్న అన్ని రకాల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి మాట్లాడుతూ బదిలీలు,పదోన్నతుల షెడ్యూల్‌ను వీలైనంత తొందరగా విడుదల చేయాలని, బదిలీలలో ఉపాధ్యాయులందరికీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఇవ్వాలని,అన్ని కేడర్లలోని ఖాళీలను బదిలీలకు చూపించాలని, బదిలీలు పదోన్నతులు సీనియార్టీ లిస్టులు లోపాలు లేకుండా తయారు చేయించాలని, అప్పీల్స్ కు సమయం ఇచ్చి ఫైనల్ లిస్టులు ప్రకటించాలని, 13 జిల్లాల స్పౌజ్ బదిలీలను షెడ్యూల్ కి ముందే పూర్తి చేయాలని ,



అదేవిధంగా బదిలీల పదోన్నతులలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి ఎం.రాజ్ కుమార్,అధ్యాపక జ్వాల సంపాదకులు పి.సుదర్శన్ రెడ్డి,డిటిఎఫ్ అకాడమిక్ సెల్ సభ్యురాలు సుమిత్రాదేవి, రాష్ట్ర కౌన్సిలర్ జి. ఉప్పలయ్య కమిటీ సభ్యులు ఎస్.అనిత, డి మహానందరెడ్డి, రిజ్వానా మెహరున్నీసా తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను శుక్రవారం రోజున హనుమకొండ రాంనగర్‌లోని ఐడిఐ అకాడమీలో జిల్లా అధ్యక్షులు శాతబోయిన రమేష్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిలుగా కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ సుందర్ రాజుయాదవ్, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కెవి.నారాయణ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో సుందర్‌రాజు యాదవ్ మాట్లాడుతూ గొల్ల కురుమలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ముందువరుసలో ఉండాలని సుందర్‌రాజు అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ఉపయోగించుకోవాలని వారు పిలుపుని చ్చారు. జాయింట్ డైరెక్టర్ కె.వి నారాయణ మాట్లాడుతూ ఈ క్యాలెండర్ గొర్ల కాపరులకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉంటుందని గొర్లు మేకలకు ఏ నెలలో ఏలాంటి వ్యాధులు వస్తున్నాయో ఎలాంటి మందులు వాడాలో ఈ క్యాలెండర్లో ముద్రించడం మంచి పరిణామం అని అన్నారు. సంఘం జిల్లాకార్యదర్శి



కాడ బోయిన లింగయ్య మాట్లాడుతూ. గొర్ల కాపరులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల ఎక్సీసి ఇవ్వాలని గొర్లు మేకలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని గొర్లకు ప్రత్యేక చట్టం చేయాలని వాటి మేత కోసం ప్రభుత్వ భూములు కేటాయించాలని 559.1016 జీవోలు అమలు చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ప్రభుత్వం జారీ చేయాలన్నారు. గొర్రెలు మేకలకు వస్తున్న రోగాలకు అనుగుణంగా సరిపోయే విధంగా మందులు పంపించాలని, ఖాళీ పశు వైద్య పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏడీలు శ్రీనివాస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గొర్ల కాపరుల సహకార సంఘాల సభ్యులందరూ ఐడెంటి కార్డులు తీసుకోవా లన్నారు. అఖిల భారత యాదవ సంఘం ఉమ్మడి జిల్లాఅధ్యక్షులు గిరబోయిన రాజయ్య యాదవ్, పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు కే శంకర్రావు మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో అన్ని సంఘాలను ఐక్యం చేసి గొల్ల కురుమలు ఎదుర్కొన్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసంఘం రాష్ట్ర కౌన్సిలింగ్ సభ్యులు నక్క కొమురెల్లి యాదవ్, విద్యాసంస్థల చైర్మన్ జక్కుల రాజు, నాయకులు పిండి రాజు తదితరులు మాట్లాడుతూ గొర్ల కాపరుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక సంఘం గొర్రెల మేకల పెంపకార సంఘం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, సర్పంచ్ బండి పర్వతాలు, జిల్లెల్ల కష్ణమూర్తి,ముద్దం సాంబయ్య నల్లబెట్ట చిన్నరాజు, పింజెర్ల రాజకుమార్ ,సంఘీ కుమార్, సారంగపాణి, నాగర బోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లెంకాలపల్లిలో విషాదం

రోజు వ్యవధిలో అన్నదమ్ముల మృతి

నవతెలంగాణ-నల్లబెల్లి



ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు వేరువేరు కారణాల చేత ఒక్కరోజు వ్యవధిలో మృతి చెందడంతో లెంకాలపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన యువ రైతులు తుమ్ములపల్లి రవి (40), తుమ్మలపల్లి జలంధర్ (37) ఇద్దరు అన్నదమ్ములు. కొద్దిరోజుల క్రితం రవి అనారోగ్యంతో బాధపడుతూ హన్మకొండలోని హాస్పిటల్ లో చేరి చికిత్స పొందుతుండగా అన్నను చూసేందుకు హాస్పిటల్ కి వెళ్లిన తమ్ముడు జలంధర్ అన్న ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా విషమించడంతో తట్టుకోలేక ఒక్కసారిగా కుప్పకూలి అక్కడికక్కడే మతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తమ్ముడు మతి చెందిన విషయం అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న అన్నకు తెలియకుండానే గోప్యంగా ఉంచి పుట్టెడు దుఃఖంతో జలంధర్ తమ్ముడి అంత్యక్రియలను నిర్వహించారు. అంత్యక్రియలు ముగిసిన వెంటనే అదే రోజు సాయంత్రం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రవి పరిస్థితి విషమించి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తమ్ముడి మరణం అన్నకు తెలియకుండానే మతి చెందడం అత్యంత బాధాకరం. ఒక్కరోజు వ్యవధితోనే ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు మతి చెందడంతో బంధుమిత్రులు, గ్రామ ప్రజలంతా కన్నీటి పర్యంతమయ్యారు. కాగా మరణించిన ఇద్దరి అన్నదమ్ములకు ఇద్దరు చొప్పున కుమారులు ఉన్నారు. ఈ సంఘటనకు చలించిన జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అన్నదమ్ముల మతి పట్ల నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి రూ.20వేలు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, బానోతు సారంగపాణి, కక్కర్ల శ్రీనివాస్‌గౌడ్, పాలెపు రాజేశ్వరరావు, శివాజీ, సర్పంచ్ మేకల లక్ష్మి సాంబయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్,చేరాలు, అశోక్, రవి, సాంబారావు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంతో అందుల జీవితాల్లో వెలుగు

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఒకరు నేత్రదానం చేయడం వల్ల ఇద్దరు అందుల జీవితాలలో వెలుగు నింపి న వారవుతారని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోన్ రెడ్డి మల్లారెడ్డి అన్నారు. వరంగల్ నగరంలోని అబ్బనికుంట ప్రాంతానికి చెందిన మాజీ కౌన్సిలర్ బూర కట్టమల్లు (79) శుక్రవారం అనారోగ్యంతో మరణించగా, కుటుంబ సభ్యుల అంగీకారంతో అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాలసిబ్బంది కట్టమల్లు నేత్రాలను సేకరించారు. ఈసందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నేత్రదానం వల్ల అందులకు చూపు రావడంతో పాటు నేత్ర వైద్య విద్యకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. అనంతరం కట్టమల్లు కుటుంబ సభ్యులకు కతజ్ఞతలు తెలియజేసి నేత్రదాన సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు శంకర్ రావు, ఉపేందర్ రెడ్డి, రాజమౌళి, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, కేదారి కట్టమల్లు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గ్రంథాలయం, పాఠశాలకు కంప్యూటర్ల బహుకరణ

నవతెలంగాణ-భీమదేవరపల్లి



మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయానికి, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు హసన్‌పర్తి మండలం అనంతసాగర్ సుమతి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో కంప్యూటర్లు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమం లో సుమతి రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజశ్రీ రెడ్డి అధ్యాపకులు మూల రాము డాక్టర్ శ్యాంసుందర్ అంజిస్ తాళ్ల వీరేశం స్వరూప వరలక్ష్మి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోటేశ్వరరావు సర్పంచ్ కొమురయ్య పాల్గొన్నారు.

అన్నారం షరీఫ్‌లో కారు బీభత్సం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని అన్నారం షరీఫ్ దర్గా సమీపంలో కారు అదుపు తప్పి బీభత్సం సృష్టించింది.శుక్రవారం ఖమ్మం జిల్లాకు చెందిన కారు ఓనర్, డ్రైవర్ రఫీ తన కొత్త కారుకు పూజనిమిత్తం దర్గాకు వచ్చి పూజ నిర్వహించిన అనంతరం తిరిగి వెళ్తున్న సమయంలోఅజాగ్రత్తతో కారు అదుపుతప్పి భక్తుల వాహనాలపై ఒక్క సారిగా దూసుకెళ్లింది. దీంతో మహమ్మద్‌గౌస్‌పల్లికి చెందిన బైరబోయిన బుచ్చన్న, నందిని, చింటూ,దస్రుకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో పూర్తిగా దెబ్బతిన్నాయి. నిర్లక్ష్యంగా కారు నడిపిన రఫీని స్థానికులు చితకబాదారు. ఈ క్రమంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

క్షతగాత్రులకు వైస్ ఎంపీపీ పరామర్శ

మండలం లోని అన్నారం షరీఫ్ దర్గా సమీపం లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదం లో గాయపడిన క్షతగాత్రులను పర్వతగిరి వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు తొర్రూరు లోని హాస్పిటల్లో పరామర్శించి వైద్యులతో మాట్లాడి బాధితులకు ధైర్యం నింపారు.

సీసీరోడ్లతో వార్డుల అభివృద్ధి

మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ

నవతెలంగాణ-పరకాల



సీసీ రోడ్లతో వార్డుల అభివృద్ధి జరుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు .శుక్రవారం పరకాల విలీన గ్రామాలైన సీతారాంపురం, రాజుపేటలో రూ.1 కోటి టియుఎఫ్ఐడిసి నిధులతో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాలు 7 ,8 వార్డులలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశం సారం సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు నల్లెలజ్యోతిఅనిల్, అడుపరాము కౌన్సి లర్లు ఉమా రఘుపతిగౌడ్,రాజు 7,8వార్డులయూత్, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతుకు తీవ్రగాయాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఇస్లావత్ తండాకు చెందిన ఇస్లావత్ శ్రీను మండలం లోని కల్లెడ శివారులో గల తన వ్యవసాయ బావి వద్ద పొలం పనుల నిమిత్తం వెళ్తున్న క్రమంలో 33/11కె వి లైన్ పై కరెంట్ వైర్ వేలాడుతుండగా తప్పించబోయే సమయంలో వెంటనే ఎర్త్‌కు విద్యుత్ సరఫరా కావడం వల్ల చేతులకు,కాలికి తీవ్ర గాయాలయ్యాయి.దీంతో అస్వస్థతకు గురికావడం తో వెంటనే ఆసుపత్రికి తరలించారు.సంబంధిత విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయని వెంటనే ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి ఏ ఈ,డి ఈ పై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ రమేష్, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఉపాధ్యాయ బదిలీలు పారదర్శకంగా చేపట్టాలి

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని ఎంఆర్సీలో జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకట రమణ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల సతీష్ ఆధ్వర్యంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సారయ్య, ఎంఈవో రత్నమాల, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రంగారావు , జ్యోతి, శ్రీధర్, శ్రవన్ లచే వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకట రమణ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఉప్పుల సతీష్ మాట్లాడుతూ 317 జీవోలో స్థానికతను ఆధారంగా తీసుకోకుండా క్యాడర్ సీనియార్టీ ఆధారంగా తీసుకోవడం వలన అనేక మంది జూనియర్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు తీరని అన్యాయం జరిగిందని, తమ స్థానికతను కోల్పోయి సుదీర ప్రాంతాల్లో పనిచేయడం జరుగుతుందని తెలియజేశారు. అనేకమంది తమ ప్రాణాలను కోల్పోవడం జరిగిందని, అనేక కుటుంబాలు చిన్నా,భిన్నం కావడం జరిగిందని, అనేకమంది ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులను తీవ్ర మనోవేదనకు గురి కావడం జరిగింది అని తెలియజేశారు. అదేవిధంగా బ్లాక్ చేసిన 13జిల్లాల స్పౌజ్ కేసుల సమస్యను పరిష్కరించి భార్యాభర్తలు ఒకే చోట పని చేసే విధంగా చూడాలని ఈ సందర్భంగా కోరారు.

కార్యకర్తకు చీఫ్‌విప్ దాస్యం పరామర్శ

నవతెలంగాణ-కాజీపేట



గ్రేటర్ వరంగల్ కాజీపేట 47వ డివిజన్ టిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త కాంపెల్లి లక్ష్మన్ అనారోగ్యంతో బాధపడుతుండగా తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వ చీఫ్‌విప్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ కాంపల్లి లక్ష్మణ్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ నుండి అన్ని విధాలుగా కార్యకర్తలకు ఆండగ ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నార్లగిరి రమేష్, 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్‌రావు, అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బేట శ్రీనివాస్, అఫ్జల్, ఇమ్మడి రవి, సిరిపాకకుమార్, కొంకటి శరత్, సిలివేరి మల్లికార్జున్, దుప్పటి మధు, కుమ్మరి రాజకుమార్, పిట్టల కళ్యాణ్, రామ్మూర్తిలు పాల్గొన్నారు.

తాడిశెట్టి సూర్య కళ జయంతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లా జేఏసీ , కొత్తూరు జేఏసీ, దుర్గామాత మహిళా మండలి , గౌతమ బుద్ధ పరపతి సంఘం వ్యవస్థాపకురాలు తాడిశెట్టి సూర్యకళ జయంతి సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం, న్యూ లయోలా హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. తన జీవితాంతం సమాజం కోసం తన తదనంతరం కూడా పది మందికి ఆదర్శంగా నిలవాలని తన నేత్రాలను, శరీరాన్ని కాకతీయ మెడికల్ కాలేజ్‌కి దానం చేసిన గొప్ప ఆదర్శమూర్తి అని వారికి అందరూ కూడా కుటుంబ సభ్యులు, జేఏసీ సభ్యులు, న్యూ లొయోల ఉపాధ్యాయులు, ఇతర సంఘాల సభ్యులు అందరూ ఘనంగా నివాళులర్పించారు.

టెలి మెడిసిన్ సదస్సుకు తిరుపతి ఎంపిక

నవతెలంగాణ-భీమదేవరపల్లి



ఎన్ఐటి వరంగల్ లో వారం రోజులపాటు జరిగే టెలి మెడిసి న్ సదస్సుకు భీమదేవర పల్లి మండలం కొత్తపెల్లి గ్రామానికి చెందిన మాదం తిరుపతి నీ ఎంపిక చేసినట్లు ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎన్ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్ రమా తెలిపారు సదస్సులో గ్రామీణ ప్రాంత ప్రజలకు టెలిమెడిసిన్ ద్వారా ఆరోగ్యంగా ఉండడం కోసం వైద్యం మందుల రంగంలో చిన్న, మధ్యతరగతి పారిశ్రామిక శాఖ సౌజన్యంతో ఎలిమెంట్స్ ఇన్ పర్ రూరల్‌హెల్త్ పేరిట అడ్వాన్స్ మేనేజ్మెంట్ ప్రోగ్రాం ద్వారా వివరించడం జరుగుతుందన్నారు. టెలి మెడిసిన్ సదస్సుకు తిరుపతి నీ ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు

కార్మికులు ఈ శ్రమ్ కార్డు తీసుకోవాలి



నవతెలంగాణ-కాజీపేట

కార్మికులు ప్రభుత్వం అందిస్తున్న ఈశ్రమ్ కార్డును తీసుకోవాలని జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ సామ్యేల్ జాన్ అన్నారు. షెడ్యూల్ కులాల హక్కుల అభివృద్ధి సమితి కార్మికవిభాగం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈశ్రామ్, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు క్యాంపును కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు యమడాల హనుకాంత్ ఆధ్వర్యంలో కాజీపేటలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ లేబర్ కమిషనర్ సమ్యేల్ జాన్ హాజరై మాట్లాడుతూ ప్రతి కార్మికులు ఈశ్రమ్‌కార్డులు తీసుకోవాలని, ప్రభుత్వం నుండి అమలయ్యే సంక్షేమ పథకాలను, కార్మిక శాఖ లేబర్ కార్డు పొందడానికి ఈశ్రమ్ కార్డ్ అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లె నవీన్ కుమార్, ప్రమీల,, శంకర్, కుమారి, భాగ్య రేణుక, అంజలి, కష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో డిఆర్డిఏ సెల్ఫ్ ఆధ్వర్యంలో జెడ్పిటిసి పల్లా భార్గవి సుందర్ రాంరెడ్డి ప్రాజెక్టు డైరెక్టర్ రామ్ రెడ్డి గార్లు ముఖ్య అతిథిగా విచ్చేసి ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మన మహిళలకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి సహకారంతో మహిళలకు ఈ యొక్క కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శిక్షణ నేర్చుకున్న తర్వాత మంత్రి దయాకర్ కుట్టు మిషన్ అందించడం జరుగుతుంది. ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామీణ పేదరిక నిర్మూలన లక్ష్యం అని అన్నారు. ఈ యొక్క శిక్షణ 35 సంవత్సరాల లోపు మహిళలకు 30 రోజులు సోమవారం నుండి శుక్రవారం వరకు శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. శిక్షణలో 90శాతం హాజరు ఉండి నేర్చుకున్న మహిళలకు కుట్టు మిషన్ అందించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గోపాల దాస్ మల్లేష్, పిఎసిఎస్ చైర్మన్ రమేష్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, ఏపీడి నూజిరుద్దీన్ ఏపిఎం వెంకట్ రెడ్డి సిసి ఉమాదేవి, మహిళా అధ్యక్షురాలు అన్నారపు స్వరూప,యాదగిరి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు దాసగాని బిక్షపతి, వివో అధ్యక్షురాలు నోముల పద్మ, జోగు అనిత, పటూరి కళ్యాణి, ఆంగోత్ పద్మ, ధరావత్ తండా సర్పంచ్ గేమా నాయక్, వివో ఏలు మహేశ్వరి, భద్ర పాల్ నాయక్,మేడ స్వామి,అబ్బసాయిలు పాల్గొన్నారు.

ఇంటర్ నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



తెలంగాణ ఇంటర్మీడియట్ నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను కలెక్టరేట్లోని ఇంటర్మీడియట్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి భైరి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయానికి విద్యార్థులను అన్ని రకాలుగా సమాయాత్తం చేయాల్సిన బాధ్యత వారిదేనన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బాబు, కార్యదర్శి పెండెం శ్రీనివాసు, ఇంటర్మీడియట్ సభ్యులు వినయ్ కుమార్, కోశాధికారి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ




నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్ర ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు గంటా రవీందర్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను ఎంఇఓ చంద్రారెడ్డి శుక్రవారం 123 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడాల పై దృష్టి సారించాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు, సమతి ,రాములు, శ్రీనివాస్, కిష్టయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు సర్పంచ్ వేయింగ్ మిషన్లు వితరణ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం మండలంలోని బేరువాడ గ్రామంలో రెండు అంగన్వాడి కేంద్రాలలో బేరువాడ గ్రామ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య పిల్లల బరువు కొలవడానికి రెండు వేయింగ్ మిషన్ పరికరాలను మహబూబాబాద్ సిడిపిఓ డెబోరా, సూపర్వైజర్ దుర్గ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రానికి అందజేశారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ అంగన్వాడీలో చిన్న చిన్న సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంతవరకు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే సిడిపిఓ డెబోరా, సూపర్వైజర్ దుర్గా మాట్లాడుతూ పిల్లలకు మంచి పౌష్టికాహారం అందజేస్తున్నామని, ఎప్పటి కప్పుడు పిల్లల పెరుగుదల పరిస్థితిని అంగన్వాడి టీచర్లు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బేరువాడ ఉపసర్పంచ్ రాజామణి బీముడు,గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కడియంకు పెళ్లి రోజు శుభాకాంక్షలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

హన్మకొండ ఆయన నివాసంలోతెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు ప్రస్తుత యం.ఎల్.సి కడియం శ్రీహరి-వినయరాణి 43వ వివాహ వార్షికోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారంనియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కడియం శ్రీహరి అభిమానుల ఆధ్వర్యంలో వివాహ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూపరాణిభూపాల్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కె.చంద్రయ్య, నర్సింహులు, నాగరాజు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.


రఘునాథపల్లిలో...



హనుమకొండ తన నివాసంలో మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు కడియం శ్రీహరి ఎమ్మెల్సీ గారిని కలిసి పుష్పగుచ్ఛమిచ్చి వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుసమన్వయ సమితి సభ్యులు మారదుడు రాంబాబు, బీఆర్ఎస్ నాయకులు మంద రమేష్, మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ యాకూబ్, ఎస్టీ సెల్ నాయకులు రాజు నాయక్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించండి

నవతెలంగాణ-ములుగు



బిజెపి పార్టీకి మాదిగల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ, ఎంఎస్పి జిల్లా కోఆర్డినేటర్ ఇరుగు పైడిలు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ,ఎంఎస్పి మహజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ ఇరుగు పైడి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కోసం గత 28 సంవత్సరాలు గా పోరాడుతుంటే బిజెపి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే వంద రోజులలో ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని మాట ఇచ్చి తీరా అధికారంలోకి రాగానే బిజెపి ప్రభుత్వం మాట మార్చి అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు గడుస్తున్నా తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఎస్సీ వర్గీకరణకు వెంటనే చట్టబద్ధత కల్పించక పోతే మిగతా రాజకీయ పార్టీలకు పట్టిన గతే బిజెపికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా నేతలు ఎంఎస్పి ములుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ జన్ను రవి, దండోరా జాతీయ నేత నెమలి నరసయ్య మాదిగ,ఎంఎస్పి ములుగు నియోజకవర్గ ఇన్చార్జి వావిలాల స్వామి మాదిగ,ఎంఎస్పి సీనియర్ నేత మడిపెల్లి శ్యాంబాబు మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ వాసం పెల్లి చైతన్య మాదిగ, ఎంఎస్పి ములుగు మండల నాయకులు కనకం దాసు,విహెచ్పిఎస్ కొడాలి సాంబయ్య, దేవేందర్ యాదవ్, పోకల సుదర్శన్ మాదిగ, ఇటికాల రవీందర్, ఎనిగందుల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి : కలెక్టర్ కృష్ణ అధిత్య





నవతెలంగాణ-ములుగు

ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తంగెళ్ల స్టేడియంలో జిల్లా స్థాయి ఉద్యోగులకు, పాత్రికేయులకు, జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య ముఖ్యఅతిథిగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు విధులలో నిమగ్నమై మానసిక ప్రశాంతతను కోల్పోయిన సమయంలో ఇలాంటి క్రికెట్ ఆటల పోటీలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆయన అన్నారు. ఉద్యోగులు ఇలాంటి ఆటల పోటీల కార్యక్రమాలలో పాల్గొని వారి ప్రతిభను నిరూపించుకోవాలని తెలిపారు. ఉదయం ప్రారంభించిన క్రికెట్ లీగ్ లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జట్లు, పోలీస్ శాఖ, అటవీశాఖ, మెడికల్అండ్ హెల్త్, పంచాయతీరాజ్ శాఖ, కలెక్టరేట్, రెవెన్యూ శాఖ జట్లు పోటీలలో పాల్గొంటున్నాయని ఆయన తెలిపారు. ఈ జట్లలో గెలిచిన వారికి శనివారం సెమీఫైనల్, ఫైనల్ పోటీలు ఉంటాయని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ టీమ్లో క్రికెట్ ఆడి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ ఏఓ విజయ భాస్కర్, డిపిఆర్ఓ రఫిక్ కలెక్టరేట్ సూపరిండెంట్లు రాజ్ ప్రకాష్ , విశ్వ ప్రసాద్, రెవిన్యూ పోలీస్, మెడికల్ అండ్ హెల్త్, పంచాయతీరాజ్ , అటవీశాఖ సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ పాత్రికేయులు, ఆయా శాఖల సిబ్బంది ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్ కృష్ణ ఆదిత్య

తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ మిస్స రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సర్వర్ అహ్మద్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయుల సర్వీస్ సమస్యలను విన్నవించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ మీకు సర్వీస్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకొని రావాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ మిస్స జిల్లా అధ్యక్షులు నజీరుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మక్బుల్ పాషా, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నయీముద్దీన్,కోశాధికారి ఎండి అసద్, నాయకులు ఎండి పాషా, ఎండి నదీమ్, ఎండి యాసీన్, ఎస్కే మాశుక్ తదితరులు పాల్గొన్నారు.

సద్గురు సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-దేవరుప్పుల

సద్గురు సేవాలాల్ మహారాజ్, మేరమ్మ యాడి మందిర నిర్మాణం కోసం నల్లకుంట తండా గ్రామ సర్పంచ్ బానోత్ రాజన్న రూ.10,116 విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ గుడి నిర్మాణం పాలకుర్తిలో నిర్మించడం శుభపరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుడి నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ రవి రాథోడ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ధరావత్ గణేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు సంతోష్ నాయక్, పాలకుర్తి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శంకర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసిన నిరుపేద కార్మికులు



నవతెలంగాణ-ధర్మసాగర్

మండల పరిధిలో ముప్పారం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిలక రాఘవులు ఆధ్వర్యంలో 585సర్వే నంబర్లో 10 ఎకరాల 22 గుంటలు ప్రభుత్వ భూమిలో సుమారుగా 450 నిరుపేద కార్మిక కుటుంబాలు గుడిసెలు వేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిలువనా నీడలేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం భూమిలో వేసుకున్న గుడిసెలకు పట్టాలిచ్చి, ఇల్లు నిర్మించేందుకు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. రాజకీయ నాయకులు ఇచ్చిన మాటలు నెరవేర్చక విసుగు చెందిన నిరుపేద కార్మిక కుటుంబాలు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అర్హులైన వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించుటకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉంటుందన్నారు. అధికారులు పట్టాలు ఇచ్చే అంతవరకు పోరాటాలను కొనసాగిస్తామని అన్నారు. ప్రభుత్వాధికారులు నిరుపేద కార్మికులకు అర్హులైన ఇప్పటికైనా గుర్తించి వారికి పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల రవి, మండల అధ్యక్షురాలు సురుగురి ప్రమీల, గ్రామ అధ్యక్షులు వల్లపు రమేష్, గ్రామ కార్యదర్శి మోడెం రాజేశ్వరి, ఉపేంద్ర, లావణ్య, స్వరూప, తిరుమల, రాజేశ్వరి, అనిల్, మానస, వరలక్ష్మి, కమలాకర్, జయరాజు, లక్ష్మణ్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పరమేశ్వర గోశాల ఆధ్వర్యంలో గోవుల పంపిణీ

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని రంబోజీగూడెం పరిధిలో శుక్రవారం రైతులకు తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా పది మంది రైతులకు 20 కోడెదూడలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ వ్యవసాయం దేశానికి రాష్ట్రానికి రైతు వెన్నెముకఅని, అలాంటి రైతు వ్యవసాయ రంగంలో ఆదుకోవడం భరోసా కల్పించడం రైతుకు పశుసంపదను అందించడం కంటే ఇక గొప్ప సంపదలేదని, రైతులు గోవులను పెంచడం వలన వాటి నుండి వచ్చే పేడ మూత్రం ద్వారా సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించుకుని అధికమైన దిగుబడులు పొందవచ్చు అని అన్నారు. ఫెస్టిసైడ్స్ వాడడం వలన భూమి సారవంతం దెబ్బతిని రానున్న భవిష్యత్ తరాలకు విషపూరితమైన నేలను అందించిన వారమవుతామని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల ప్రదర్శన రాష్ట్ర అధ్యక్షులు గాడిపల్లి రాజేశ్వరరావు తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కముఠేకర అరవింద్, సూపర్డెంట్ దుర్గం రోజా, గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి సరిత సతీష్, గోశాల ప్రతినిధులు అశోక్ నాయక్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్డబ్ల్యూఆర్టీఈఏ అసోసియేషన్ క్యాలెండర్ను ఆవిష్కరించిన డీసీవో యాదగిరి



నవతెలంగాణ- ములుగు

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జాకారంలో 2023 కొత్త సంవత్సరం క్యాలెండర్ టిఎస్డబ్ల్యూఆర్టిఏ అసోసియేషన్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల టీచర్స్, ఉద్యోగుల అసోసియేషన్ హైదరాబాద్, రాష్ట్ర సంఘం క్యాలెండర్ను (డిసిఓ)డిస్టిక్ కో ఆర్డినేట్ ఆఫీసర్, జిల్లా సమన్వయ అధికారి, ప్రిన్సిపల్ జె.యాదగిరి 2023 క్యాలెండర్ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎస్ డబ్ల్యూఆర్టిఈఏ రాష్ట్ర అసోసియట్ ప్రెసిడెంట్ కే సురేష్ బాబు,టిఎస్ డబ్ల్యూఆర్ఏ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పి.రామ్రెడ్డి, టీఎస్డబ్ల్యూ ఆర్టిఏ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆర్ సత్యం ఆధ్వర్యంలో ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కె. సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి హక్కులు సాధించడానికై బాధ్యతగా పనిచేస్తూ సంఘంలో చైతన్యవంతులు కావాలని విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రవి, రామచందర్,రాజు నాయక్, బాలకృష్ణ, కుమారస్వామి, వినోద్ కుమార్ వినయ్ కుమార్, మమత సదయ్య సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

సింహగర్జన బహిరంగ సభ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బయ్యారం



ఆదివాసి సింహగర్జన బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని కొమరం భీం విగ్రహం ఎదుట కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. తుడుందెబ్బ మండల అధ్యక్షుడు పూనెమ్ పార్దు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసులకు స్వయం పరిపాలన కావాలని, ఆదివాసి అమరవీరులు ఎందరో త్యాగాల ఫలితమే ఐదవ షెడ్యూల్ ప్రాంతమని, షెడ్యూలు ప్రాంతం ఆదివాసులకు అనేక చట్టాలు జీవోలు ఉన్నా కూడా ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ కచ్చితంగా అమలు చేయాలని, 1/70 చట్టం, పెసాచట్టం, అడవి అక్కుల గుర్తింపు చట్టం, వంటి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అలాగే ఏజెన్సీ నుండి అక్రమ గిరిజనేతరలను మైదానం ప్రాంతాలకు పంపించివేయాలని, ఏజెన్సీ అక్రమ గిరిజనేతరుల రేషన్ కార్డ్, ఓటర్ కార్డ్, ఆధార్ కార్డు, వంటి వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జీవో నెంబర్ పునరుద్ధరించి 29 ప్రభుత్వ శాఖల్లో ఉన్న జీవోలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో ఈ నెల 29న జరగబోయే ఆదివాసి సింహగర్జన బహిరంగ సభను ఆదివాసి ప్రజలు, ప్రజాస్వామికవాదులు, విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన ప్రచార కార్యదర్శి కుంజ రామనాదం, మండల ప్రచార కార్యదర్శి కుంజ విక్రం, జిల్లా ఉపాధ్యక్షులు గలిగే రమేష్, రాజేష్, ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సిద్ధ బోయిన బిక్షం, జిల్లా నాయకులు వట్టం లింగరాజ్, సుంచురవీందర్, వాసం నాగే శ్వరావు, వెనక ప్రభాకర్, వట్టం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు దేశానికి ఆదర్శం : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-రఘునాథపల్లి



కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందనీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు శుక్రవారం కొమ్మల్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కంటిచూపు సమస్యతో బాధపడే వారి బాధలు తీర్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. మందులను, అవసరమైన వాళ్లకు కళ్ళజోడులను ఉచితంగా అలాగే అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ కూడా చేస్తున్నారని తెలిపారు.



జీవో 2,18లను ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

అడక్వసి అనే పేరుతో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయు లను వారి రిజర్వేషన్ నిష్పత్తి (15, 6శాతానికే) పరిమితం చేస్తున్న జీవో ఎంఎస్ నెంబర్ 2,18 నీ వెంటనే ఉపసంహరించుకోవాలి అని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ బద్రు నాయక్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా సంఘం జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్ విచ్చేసి మాట్లాడుతూ ఇప్పుడు చేపట్టబోయే ఉపాధ్యాయ ప్రమోషన్లలో అడక్వసి అనే పదాన్ని తొలగించి నియామక సమయంలో ఓపెన్ కేటగిరీలో సెలెక్ట్ కాబడిన ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులను ఓపెన్ క్యాటగిరి లోనే, రిజర్వేషన్ కేటగిరీలో నియమించబడిన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు రిజర్వేషన్ లోనే ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ ప్రకారం 79 శాతం ఓపెన్ కేటగిరీలోకి ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసివర్గాల వారి అందరికీ ప్రతిభ ఆధారంగా అవకాశాలు కల్పిస్తుందన్నారు. కానీ అడక్వేసి పేరుతో ప్రతిభాగలిగిన ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు ప్రమోషన్ విషయంలో అవకాశం కల్పించకపోవడం సమంజసం కాదన్నారు. ఈ సమావేశంలో ధరావత్ బద్రి నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కోడెం రజిత, చెవుల నాగార్జున జిల్లా ఉపాధ్యక్షులు, గుగులోతు దేవ్ సింగ్, మేడ వెంకటేశ్వర్లు, సోలం నరసయ్య జిల్లా కార్యదర్శి లు, వాసం నాగేశ్వరరావు, లూనవత్ రమేష్ కుమార్, ఎస్ అనసూయ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం బీఆర్ఎస్ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-మంగపేట

రాష్ట్రంలోని 18 లక్షలకు పైగా ఉన్న విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ దిష్టిబొమ్మను మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సెంటర్ లో దగ్ధం చేశారు. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల క్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు లోడే శ్రీనివాస్లు హాజరై మాట్లాడారు. స్కాలర్ షిప్పులు ఫీజు రియంబర్ మెంట్స్ విడుదల చేయకుండా వారి భవిష్యత్తో ఆడుకుంటున్నాడని ఆరోపించారు. కేసీఆర్ మొద్దు నిద్ర వీడి పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియింబర్ మెంట్స్ వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు యాకుబ్ పాషా, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు దంతనపల్లి నరేందర్, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షుడు జాడి రాంబాబు, జిల్లా గిరిజన వనబంధు కన్వీనర్ భూక్య రతన్ సింగ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రామిడి సురేష్, గందసిరి శ్రీనివాస్, బొంబోతుల మురళి, చీకట్ల యాకస్వామి, సాధనపల్లి సమ్మయ్య, రామటెంకి సమ్మయ్య, లోడిగా మధుకర్, బూర సుధాకర్, యాదగిరి, బట్టా వెంకటేశ్వర్లు, మూతి రవి, దంతనపల్లి రామకృష్ణ, విశ్వనాథం, కొత్తపల్లి కుమారస్వామిలు పాల్గొన్నారు.

ములుగు : విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ కోసం బీజేవైఎం పోరాటం చేస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి తెలిపారు. భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలన మొత్తం విద్యార్థులను అణచివేసే ధోరణితో నడుస్తుందన్నారు. పెండింగ్లో ఉన్న బకాయిలను రాష్ట్రప్రభుత్వం విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని, లేని పక్షంలో బిజెవైయం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, బిజెపి జిల్లా కార్యదర్శి రవీంద్రా చారి, జిల్లా అధికార ప్రతినిధి దొంత రెడ్డి వాసుదేవ రెడ్డి, జిల్లా కార్యాలయ కార్యదర్శి చల్లూరు మహేందర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కష్టాకర్ రావు, ములుగు మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు పోరిక ఉత్తంకుమార్, బాణాల రాజకుమార్, గాదం కుమార్, బీజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతి రెడ్డి రాకేష్ రెడ్డి, బీజెవైయం జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర కిషోర్ నాయక్, జినుకల శ్రావణ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కల్లపు ప్రవీణ్ ,కట్టయ్య బిజెవైయం జిల్లా నాయకులు భానోత్ దేవ్ సింగ్, పచ్చిమట్ల అజయ్, నాగసాయి సతీష్ నరేందర్ రాజు సాయిచంద్రగిరి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి

నవతెలంగాణ-కొత్తగూడ

అర్హులైన ప్రతి కార్మికునికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని గుంజేడు ముసలమ్మ జాతర ఆవరణలో కొండ ఉప్పలయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డులో పేరు నమోదు చేసుకున్న కార్మికునికి ఉచిత మోటార్ సైకిల్ అందించాలని కోరుతూ ఈనెల 27న కలెక్టరేట్ ముందు జరిగే చలో కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 50 సంవత్సరాలు నిండిన పవన నిర్మాణ కార్మికులకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని అన్నారు. కార్మిక మంత్రి మల్లారెడ్డి ఇచ్చినటువంటి మాటను నిలబెట్టుకోవాలని, కార్మిక సంక్షేమ బోర్డు లో ఉన్న నిధులను కార్మికులకే ఖర్చు చేయాలన్నారు. లేబర్ కార్యాలయంలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎండి మౌలానా, ఎస్ శ్రీశైలం, మల్లయ్య, సుధాకర్, ప్రసాద్, యాకన్న, రాంబాబు, యాదగిరి, సాంబయ్య, రవి లతోపాటు జిల్లాలోని 16 మండలాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సోమన్న ఆలయ చైర్మన్గా రామచంద్రయ్య శర్మ

నవతెలంగాణ-పాలకుర్తి




ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ గా వెనకదాసుల రామచంద్రయ్య శర్మను నియమిస్తూ దేవాదాయ, ధర్మాదాయ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేయడంతో శుక్రవారం సోమేశ్వర స్వామి సన్నిధిలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో వరంగల్ దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత చైర్మన్తో పాటు, ధర్మకర్తలచే ప్రమాణ స్వీకారం చేయించారు. ధర్మకర్తలుగా కే.నరసింహారెడ్డి, చాలువాది సత్యనారాయణ, చిక్కుడు రాములు, బజ్జూరి వేణుగోపాల్, కోటగిరి కుమారస్వామి, తీగల సత్తయ్య, కర్నె రమేష్, కలుసాని ఉప్పల్ రెడ్డి, దుబ్బాక భాస్కర్ రెడ్డి, ధారావత్ యాకూబ్ నాయక్, దొపాటి నరసయ్య, చిదురాల సంధ్యారాణి, దేవగిరి రామన్న ధర్మకర్తలుగా పదవీ ప్రమాణం చేశారు. అనంతరం ఆలయ పాలకమండలి చైర్మన్తో పాటు ధర్మకర్తలను అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కవిత, ఆలయ ఈవో నందూరి రజిని కుమారి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్

సీఐ పాటి నాగబాబు

నవతెలంగాణ-నర్మెట్ట

వాహనదారులు సరైన ధృవపత్రాలు చూపకున్నా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించక పోయినా, గతంలో విధించిన చలాన్లు చెల్లించక పోయినా వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని సీఐ పాటి నాగబాబు తెలిపారు. జనగామ-హుస్నాబాద్ రహదారిపై నర్మెటలో శుక్రవారం స్పెషల్ డ్రైవ్లో భాగంగా ఎస్సై షేక్ జానీపాషాతో కలసి వాహన తనిఖీలు చేపట్టిన ఆయన మాట్లాడారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, తూచా తప్పకుండా హెల్మెట్ ధరించాలని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఆదర్శంగా నిలవాలన్నారు. అపరిచిత వ్యక్తుల కదలికలను గమనించాలని సైబర్ క్రైంల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. తనిఖీల్లో హెచ్సీ గట్టయ్య, సిబ్బంది ధనుంజయ్, రమేష్, రాజు, పాషా, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణా మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటి ఆధ్వర్యములో నిర్వహించబడుచున్న ఇన్స్టిట్యూట్స్ అడ్మిషన్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశాలతో ప్రారంభమయ్యాయని హనుమకొండ జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి మేన శ్రీను తెలిపారు. జిల్లాలోని నాలుగు ఇంగ్లీష్ మీడియం పాఠశాల, కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరమునకు 5, 6,7 , 8వ తరగతి విద్యార్థులకు అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల17 నుంచి 30వరకు ఉంటుందన్నారు. పాఠశాలల, ఇంటర్మీడియేట్ లో కళాశాలల యందు చేరగోరు అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు www.tmreis.telangana.gov.in వెబ్ సైట్ నందు తమ దరఖాస్తు వివరాలు నమోదు చేసుకోవలసినదిగా కోరినారు.75 శాతం మైనారిటీస్,25 శాతం నాన్‌మైనారిటీస్ లకు సీట్లు రిజర్వు చేయబడినవి. ఇంటర్మీడియట్ అభ్యర్థుల ఎంపిక, సర్టిఫికేట్ పరిశీలన, అడ్మిషన్ల ప్రక్రియ 5వ, తరగతి ఏప్రిల్ 24నుంచి 29వరకు.6 ,7,8వ తరగతి బ్యాక్‌లాగ్ ఖాళీలు,ఇంటర్మీడియట్ మే 1నుంచి10వరకు ఉంటుంది. 2023 మే 1 నుంచి 10వ తేదీ వరకు 5వ తరగతికి దరఖాస్తు చేసుకున్న నాన్ మైనారిటీస్ విద్యార్థిని, విద్యార్థులను లక్కీ డిప్ ద్వారా అభ్యర్థుల ఎంపిక చేయబడునని తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి జీ పి ఎ ,మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తారు. ప్రతి క్యాటగిరిలో అనాథలు, వికలాంగులు, వితంతువుల, సైనిక ఉద్యోగ,విశ్రాంత ఉద్యోగుల పిల్లలకు 3 శాతం రిజర్వు చేశారు.తల్లి తండ్రుల వార్షిక ఆదాయము పట్టణ రూ.2లక్షలు, గ్రామీణ ప్రాంతంలో రూ.1.5 లక్షలలోపు ఉండాలి. 5వ తరగతిలో ప్రవేశం కొరకు 2011 సెప్టెంబర్ 1 నుండి 2014 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలి. పాస్ పోర్ట్ సైజ్ ఫోటో ,ఆధార్ కార్డ్ ,జనన ధృవీకరణ పత్రము లేదా స్టడీ సర్టిఫికేట్ , కుటుంబ ఆదాయ సర్టిఫికేట్ , కులము సర్టిఫికేట్, సెల్ నంబరు , నివాస ధృవీకరణ సర్టిఫికేట్ లతో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి. ఇతర వివరములకు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, హనుమకొండ జిల్లా ఫోన్ నం. 0870-2567786, 9704110021 ని గాని, దగ్గరలోని మైనారిటీల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను గాని సంప్రదించాలన్నారు.

ఐనవోలు హుండీ లెక్కింపు

నవతెలంగాణ-ఐనవోలు

ఐనవోలు మల్లికార్జున స్వామి హుండీలెక్కింపు శుక్రవారం జరిగింది. ఈనెల 5 నుండి 20వ తేదీ వరకు భక్తుల నుండి స్వామివారి హుండీ కానుకల ద్వారా మొత్తం రూ.65,92చ207లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు. హుండీల ద్వారా రూ.26,45,690లు, టికెట్ల ద్వారా 39,42,517లు వచ్చాయని మిశ్రమ వెండి,బంగారం తిరిగి హుండీలో వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకులు జి.సంజీవ రెడ్డి, ఐనవోలు ఎస్ఐ వెంకన్న, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర సేవ సమితి సభ్యులు మహబూబాబాద్ వారు, సిబ్బంది పాల్గొన్నారు.

భూ కబ్జాలకు కేరాఫ్‌గా అధికార పార్టీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ పరిధి లో అధికార బీఆర్ఎస్ కబ్జాలకు కేరాఫ్‌గా మారిందని వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చల్ల అమరేందర్ రెడ్డిఅన్నారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో అధికార పార్టీ నాయకులు సామాన్యులను భయబ్రాంతులకు గురిచేస్తూ కబ్జాలకు పాల్పడుతున్నరని నగరంలోని వీలీన గ్రామాలు శివారులో అక్రమంగా నాన్ లేఅవుట్ వెంచర్లు వేస్తు ప్రభుత్వానికి, కూడా ఆదాయానికి గండి కోడుతు కోంత మంది కార్పొరేటర్లు సరైన అనుమతి పత్రాలు ఉండి నిర్మాణలు చెప్పటిన కూడా అన్యాయంగా వారిని బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారు అని తెలిపారు, కనీసం ప్రజలను గోస పెడుతున్న అవినీతిపరులైన నాయకులు పై పోలీసులు కేసులు నమోదు చేశాక కూడా వారిపై ఇంకా బీఆర్ఎస్ పార్టి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అని అన్నారు అరోపణలు వచ్చినవారి పై ప్రజలు కూడా ఇలాంటి వారికి భయపడకుండా పోలిసులు ను ఆశ్రయించి కంప్లైంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్‌సి స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ కులాల నిరుద్యోగులకు

ఎస్ సి స్టడీ సర్కిల్ లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా ఎస్ సి కులాల అభివద్ధి అధికారి నిర్మల తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల అభివద్ధి సంస్థ ద్వారా మూడు నెలల పాటు గ్రూపు 2, 3,4 ఉద్యోగాలకు నిర్వహించే పోటీ పరీక్షలకు జిల్లాలో నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో ఉచిత శిక్షణకు ఈనెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. షెడ్యూల్డ్ కులాలకు చెందిన డిగ్రీ ఉత్తీర్ణులైన, నిరుద్యోగులైన వారు ఎస్సీ స్టడీ సర్కిల్ వెబ్సైట్ నందు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయము మూడు లక్షల లోపు ఉండాలి. అభ్యర్థులు డిగ్రీలో సాధించిన మెరిట్ ప్రకారం ప్రవేశం కల్పించి అర్హులైన వారికి ఏ జిల్లాకు చెందిన వారికి ఆ జిల్లా కేంద్రాలలో ఫిబ్రవరి 6నుంచి మే5 వరకు గ్రూప్-2,3, 4 పోటీ పరీక్షలలో నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో కోచింగ్ తరగతులు నిర్మించబడతాయని తెలిపారు. శిక్షణకు హాజరైన అభ్యర్థులకు రోజుకు 75 రూపాయలు ,రూ1500 విలువగల స్టడీ మెటీరియల్ ఇవ్వబడుతుంది. అభ్యర్థులు ఇంతకు ముందు ఏదైనా ప్రభుత్వ సంక్షేమ శాఖల ద్వారా ఉచిత శిక్షణ పొందిన వారు అనర్హులు. ఏ జిల్లాకు చెందినవారు ఆ జిల్లాకే మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. కుల ధ్రువీకరణ పత్రము, 2022 సంవత్సరపు

ధ్రువీకరణపత్రం తప్పకుండా వెరిఫికేషన్ సమయంలో చూపించాలి. పూర్తి వివరాలను స్టడీ సర్కిల్ వెబ్సైట్లో పొందాలని నిర్మల తెలిపారు.

కంటి వెలుగు శిబిరాల సందర్శన

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాలను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ సందర్శించి పరిశీలించారు. ఖానాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి శిబిరంలో జరుగుతున్న కంటి పరీక్షలు. కంటి వెలుగు కార్యక్రమం అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయడంతో పాటు, ప్రభుత్వం నియమించిన నియమ నిబంధనల ప్రకారం కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వైద్య అధికారి కల్పన ప్రజలకు చేస్తున్న కంటి పరీక్షలను జిల్లా వైద్యాధికారి స్వయంగా పరిశీలించారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రజలను ఆహ్వానించాలని అన్నారు. నిర్ణయించిన సమయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని 100 పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి కంటి వెలుగు కార్యక్రమం అందే విధంగా ఆశా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలవైద్యాధికారి అప్పాని భూపేష్, అప్తాలిక్ ఆఫీసర్ ప్రతాపగిరి ప్రసాద్, మెడికల్ ఆఫీసర్లు రుచిత ,హెల్త్ సూపర్వైజర్ లు రామలింగయ్య, యాకస్వామి, ఆప్తోమెట్రీలు రంజిత్, వెన్నెల హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, భద్రు నాయక్, ఏఎన్ఎంలు సునీత, సుజాత, ప్రతిభ, ఆశాలు విజయ, సునీత, సబిత, పద్మ, పవిత్ర, సుజాత, చిట్టి, పద్మ తదితరులు పాల్గొన్నారు.


పలుపార్టీల నుండి వైయస్సార్‌టీపీలోకి చేరిక

నవతెలంగాణ-పరకాల

వివిధ పార్టీల నుండి వైయస్సార్ తెలంగాణ పార్టీలోకి పలువురు చేరినట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ ,లక్ష్మీపురం సర్పంచ్ ఆముదాలపల్లి మల్లేశం అన్నారు. మండలంలోని లక్ష్మీ పురం గ్రామంలో శుక్రవారం వివిధ పార్టీల నుండి వచ్చిన వారిని పార్టీలో చేర్చుకొని కండువగాపారు, పార్టీలో చేరిన వారు బోయిని రాజశేఖర్ ,సతీష్ ,బాలకష్ణ ,రమేష్, రఫీపాషా,పవన్,శివ చేరారు.

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పరకాల



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శేషు, సిఐ కిషన్ అన్నారు .శుక్రవారం పట్టణంలోని కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్న యునాని ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శేషు, సిఐ పుల్యాల కిషన్లు కంటి పరీక్షలు యంత్రాలతో ఎలా పరీక్షలు నిర్వహిస్తున్నారని పరిశీలించారు. అనంతరం కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులతో, సిబ్బందితో మాట్లాడుతూ కంటి పరీక్షలకు వచ్చిన వారికి జాగ్రత్తగా పరీక్షలు చేసి తగిన సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటివెలుగు వైద్యులతో పాటు సిబ్బంది ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అంధత్వ రహిత తెలంగాణ సీఎం కేసీఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే





నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి, కంటిపరీక్షలు చేసుకోని కంటి చూపును మెరుగు పరుచుకోవాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో రెండో విడిత కార్యక్రమాన్ని సందర్శించారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కంటి పరీక్షలు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కంటి చూపు మందగించినా దవఖానకు పోలేక మగ్గుతున్న పేదలకు, వద్ధులను కంటి వెలుగుతో ఆదుకొనేందుకు ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.ఈకార్యక్రమాన్ని ఐకమత్యంతో పని చేసి విజయవంతం చేయాలన్నారు.ఈకార్య క్రమంలో పరకాల నియోజకవర్గ ప్రత్యేక అధికారి లలితాదేవి, బీసీ సంక్షేమ జిల్లా అధికారి రామిరెడ్డి, వైద్యాధికారి స్పందన,ఎంపీడీవో శ్రీనివాస రెడ్డి,ఎంపీవో చేతన్ కుమార్రెడ్డి,ఎంపీపీ మార్క సుమలతరజనీకర్, జడ్పీటీసీ కక్కెర్ల రాధికారాజు,వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ బంగాళా స్వాతి భగవాన్ రెడ్డి, పార్టీ గ్రామఅధ్యక్షులు పాపాని రవీందర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

కటక్షపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కొమ్మిడి మోహన్ రెడ్డి,కంది నర్సింహ రెడ్డి,వంచ రవీందర్‌రెడ్డి,వార్డ్ మెంబర్ బన్నాల బిక్షపతిలు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో గులాబీ దళంలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే ధర్మారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి,ఎన్కతాళ్ళ రవిందర్, దుంపల పల్లి బుచ్చిరెడ్డి, కటాక్షపూర్ సర్పంచి మచ్చిక యాదగిరి, మార్క రజినీకర్,కక్కెర్ల రాజు, వంగాల భగవాన్ రెడ్డి,బొల్లోజు కుమారస్వామి, రాజేశ్వరరావు, ఎంపీటీసీ భాగ్య రవీందర్, మండల నాయకులు పెరుమాండ్ల బిక్షపతి, పాపాని రవీందర్, వేల్పుల గణేష్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశానికే రాష్ట్రం దిక్సూచి

దామెర : దేశానికే తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. దామెర మండలం దుర్గంపేట, సీతారాం పురం, పసరుగొండ, పులుకుర్తి, ల్యాదెళ్ల గ్రామాల బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో ప్రగతి సింగారం లో వారి నివాసంలో సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో జరిగిన అభివద్ధి పురోగతిలో ఉన్న అభివద్ధి పనులపై కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పెండింగ్లో ఉన్న పనులపై సంబంధిత అధికారులకు ఫోన్లో తెలుసుకొని పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, మండల అధ్యక్షుడు గండు రామకష్ణ, పొలం కపాకర్ రెడ్డి, దాడి మల్లయ్య, సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిలో తెలంగాణ నెంబర్ వన్ : అరూరి





నవతెలంగాణ-హసన్‌పర్తి

అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ అని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 2వ డివిజన్ పరిధిలోని వంగపహాడ్ గ్రామంలో రూ.1.46 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఎక్కడా లేనటువంటి అభివద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమేనన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని తెలిపారు. రైతు బంధు, రైతు భీమా, దళిత బంధు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, కేసీఆర్ కిట్ వంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రతీ ఇంటికి అందిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు దేశ ప్రజలకు అందించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ జాతీయ పార్టీకి రూపకల్పన చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు జంగ కుమార్, పీఏసీఎస్ చైర్మెన్ మేరుగు రాజేష్ గౌడ్, డైరెక్టర్ గండు అశోక్‌యాదవ్, మాజీ కార్పోరేటర్ బానోతు కల్పనసింగులాల్, డివిజన్ నాయకులు బొమ్మగాని వెంకటేష్‌గౌడ్, కోర్నోలు, రాజేందర్ యాదవ్,మధు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి పలువురి చేరికలు....

గ్రేటర్ వరంగల్ 2వ డివిజన్ పరిధి వంగపహాడ్ గ్రామం నుండి వివిధ పార్టీలకు చెందిన సుమారు 50మంది నాయకులు, యువకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వినోద్, ప్రేమ్ కుమార్, కిరణ్, ఉమామహేష్, నగేష్ తదితరులకు ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో కొత్త పాత అనే తేడా లేకుండా అందరిని కలుపుకొని ముందుకు వెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి కషి చేయాలనీ నాయకులకు సూచించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ మేరుగు రాజేష్‌గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జంగ కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన, గనిపాక విజయ్, బొమ్మగాని వెంకటేష్, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తొపనపల్లిలో చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో బేస్‌లైన్ సర్వే

నవతెలంగాణ-నెక్కొండ రూరల్



మండలంలోని తొపనపల్లిలో రెండు రోజులు పాటు చైల్డ్లైన్ ఆధ్వర్యంలో బేస్ లైన్ సర్వే చేపట్టినట్లు చైల్డ్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు రమేష్ తెలిపారు. బాలలకు ఉన్నటువంటి సమస్యలు, సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటికి ఎలాంటి పరిస్కార సౌకర్యాలు కావాలనే అంశాలపై సర్వే చేపట్టినట్లు చెప్పారు. చదువుకోడానికి కావాల్సిన సదుపాయాలు కావాలనే అంశం పైన రెండు రోజులపాటు గ్రామంలోని పిల్లలకు, పెద్దలకు విడివిడిగా గ్రూప్ మీటింగ్ కండక్ట్ చేసి వారి నుండి సమాచారం సేకరించమన్నరు. ముఖ్యంగా బాల్య వివాహలు, బాలకార్మికులు, డ్రాప్ అవుట్, ఎలమ్మెంట్, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, సెక్సువల్ అబ్యూస్, పౌష్టిక ఆహార లోపం, మిస్సింగ్ విషయాలలో వారి నుండి సమాచారం సేకరించటం జరిగిందని చైల్డ్ లైన్ కోర్డినేటర్ రమేష్ అన్నారు. కార్యక్రమంలో చైల్డ్ లైన్‌టీమ్ మెంబర్ మమత, ఉపాధ్యాయురాలు లావణ్య, రవీందర్‌రావు, విశ్వజ్యోతి పబ్లిక్ స్కూల్ కరెస్పాండంట్ మురళి , అంగ న్వాడీ టీచర్లు సరోజన,ఆశవర్కర్ మాధవి, మమతా, ఆయమ్మ నర్సమ్మ పాల్గొన్నారు.

గొప్ప క్రీడాకారులకు పుట్టినిల్లు ఓరుగల్లు



ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ సెక్రటరి విశాల్

నవతెలంగాణ-హసన్‌పర్తి

గొప్ప క్రీడాకారులకు పుట్టినిల్లు ఓరుగల్లు అని ఆరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ సెక్రటరి ఆరూరి విశాల్ అన్నారు. గ్రేటర్ 65వ డివిజన్ ఎరిధి ఎల్లాపూర్ కేపీఆర్ సీడ్స్ సమీపంలో క్రికెట్ టోర్నమెంట్ స్థలాన్ని పరిశీలించి పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 26 నుంచి ఆరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించేందుకు సన్నాహకాలు చేస్తున్నారు. హసన్‌పర్తి మండల పరిధిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించేందుకు మండల పరిధిలోని 65వ డివిజన్ ఎల్లాపూర్ కేపీఆర్ అగ్రి కంపెనీ ఎదురుగా ఉన్న స్థలం అనుకూలంగా ఉందని తెలిపారు. మండల కేంద్రాల్లో గ్రామాల వారీగా 12ఓవర్లతో లీగ్ మ్యాచ్‌లు, మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన 8 జట్లతో నియోజకవర్గ కేంద్రంలో 16 ఓవర్ల సూపర్ లీగ్‌మ్యాచ్‌లు, 20 ఓవర్లతో ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రథమ బహుమతి రూ.1లక్ష, ద్వితీయ బహుమతి రూ.50 వేలు, సూపర్ లీగ్ మ్యాచ్‌లో ఫైనల్‌కి చేరిన రెండు జట్లు మినహా మిగిలిన 8 జట్లకి ప్రతి జట్టుకి రూ.10వేల చొప్పున నగదు అందజేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న క్రికెట్ క్రీడాకారులందరూ సెల్ నెం.9059069310, 9696326666, 9989432091, 9951426666లలో సంప్రదించి త్వరగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆరూరి విశాల్ వెంట జడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, ఎంపీపీ కేతపాక సునితరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి రజినీ, ఆత్మకూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, 65వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రాజు నాయక్, డివిజన్ అధ్యక్షులు ఎరుకొండ శ్రీనివాస్, అనంత సాగర్ సర్పంచ్ బండ అనితాజీవన్‌రెడ్డి, హసన్‌పర్తి పీఏసీఎస్ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ మ్యాక భగవాన్‌రెడ్డి, 66వ డివిజన్ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్ గౌడ్, ఆరేపల్లి శ్రవణ్, యూత్ వేల్పులసాయికుమార్‌యాదవ్, కందుకూరి సాయి చందు, ఆకుల ప్రభాకర్, అంబాల రమేష్, శీలం అనిల్, కాజీపేట అన్నమాచార్య తదితరులున్నారు.

ఓటమి భయంతోనే నాయకులను కొనుక్కుంటున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆత్మకూర్

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కాంట్రాక్టులతో,బినామీలతో ప్రజల సొమ్మును దోపిడీ చేసి ఓటమి భయంతో ఇప్పటి నుండే అక్రమ సంపాదనతో ఇతర పార్టీల నాయకులను కొంటున్నారని.. ధర్మారెడ్డి నీచమైన దుర్మార్గ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కమలాపురం రమేష్ మండిపడ్డారు.శుక్రవారం పెద్దాపురం గ్రామంలో విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ వ్యక్తిగత స్వార్ధ డబ్బుల కోసం, కాంట్రాక్టుల కోసం అమ్ముడుపోయిన కొమ్మిడి మోహన్ రెడ్డి,వంచ రవీందర్ రెడ్డి,బన్నాల బిక్షపతి నాయకులను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నామని.. వ్యక్తిగత స్వార్ధపూరిత నాయకులకు రానున్న రోజుల్లో గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఎంతటి వారైనా పార్టీకి ద్రోహం చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.ఎన్ని అడ్డంకులు సష్టించిన రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ద్రోహం చేస్తున్న ఎంతటి వారైనా మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ల ఫోరం జిల్లా నాయకులు పర్వతగిరి రాజు,పాక్స్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్,ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, పరకాల ఓబీసీ కన్వీనర్ బయ్య తిరుపతి,పాక్స్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి, ముద్దం సాంబయ్య ప్రసాద్ రాజేందర్, వార్డు సభ్యులు కాడబోయిన రవి, మండల నాయకులు పరికిరాల వాసు, కళింగ రాజు, రవి, సందీప్, అంజలి రమేష్, మణికంఠ తదితర నాయకులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-దామెర

దామెర మండలము కో గీల్వాయి గ్రామంలో మోడల్ స్కూల్ అభివద్ధి పనులను ప్రారంభించిన సర్పంచ్ గట్ల విష్ణువర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడల్ స్కూల్ గ్రామానికి మంజూరు కావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోల్కొండ సాంబయ్య. పంచాయతీ కార్యదర్శి సరళ. మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అత్తర్. పిఏసిఎస్ డైరెక్టర్ చంద్రమోహన్. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామానుజం .మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పోలీసుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ సీపీఐ ధర్నా



నవతెలంగాణ-మట్టెవాడ

ఇల్లు లేని నీరు పేదలకు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని గతంలో అధికారులకు తెలిపినప్పటికీ మళ్లీ గుడిసెలను తొలగించడం అన్యాయమని సిపిఐ నాయకులు బుస్సా రవి అన్నారు. డిఎంఅండ్‌హెచ్‌ఓ ఆఫీస్ ఎదురుగా మహేంద్ర నగర్లో గుడిసె వాసులపై పోలీసులు వైఖరికి నిరసనగా శుక్రవారం గోపాలస్వామి బస్టాండ్ ప్రాంతంలో రోడ్డుపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలు ఎంతోమంది ఉన్నారని డబుల్ బెడ్ రూమ్ ల కోసం చూసి చూసి ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకుని తలదాచుకుంటున్నారని మహేంద్ర నగర్ లోని పేద గుడిసె వాసులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించి గుడిసెలను తొలగించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. పోలీసులు కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ పేద గుడిసె వాసులపై దౌర్జన్యాలు చేస్తున్నారని అన్నారు. దీనిపై ఆర్డిఓ కలెక్టర్ దగ్గరికి వెళ్లి గుడిసె వాసులకు న్యాయం చేయాలని పార్టీ తరఫున కోరుతామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గుడిసె వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుతో అధిక లాభాలు : ఉషాదయాళ్



నవతెలంగాణ-రాయపర్తి

మార్కెటింగ్ వ్యవస్థలో అ ధిక ధరలు గలిగిన చిరుధా న్యా లసాగుతో అధిక లాభాలు గడిం చవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉష దాయల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో చిరుధాన్యాలకు తెలంగాణ ప్రసిద్ధి చెందిం ది కాలక్రమంలో అది తగ్గిందని, చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమా ర్, అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ అధికారి సురేష్ కుమార్, కృషి విజ్ఞాన్ కేంద్రం మామునూరు సైంటిస్ట్ రాజు, ఏరువాక వరంగల్ శాస్త్రవేత్త అనిల్‌కుమార్, సర్పంచ్ గారె నర్సయ్య, రైతుబంధు కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు, పీఏ సీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, జెడ్ఆర్ఎస్ఎస్ మెంబర్ సుదర్శన్ రెడ్డి, మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షురాలు మమత, అభ్యుదయ రైతులు బాలరాజు, బిల్లా సుభాష్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేయాలి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

నెంబర్ ప్లేట్ లేని వాహనా లను తక్షణమే సీజ్ చేయాల ని కాజీపేట ఏసిపి పి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సాయం త్రం ఎలుకతుర్తి సీఐఎస్ శ్రీనివా స్ ఆధ్వర్యంలో, ఎస్సై జక్కుల ప రమేష్ సిబ్బందితో,వాహనాల తనిఖీ చేపట్టారు. వారితో ఏసీపి మాట్లాడుతూ, వాహన యజమానులు ఎవరైనా సరే నంబర్ ప్లేట్ లేకపోతే వాహనాలు సీజ్ చేసి కోర్టుకు తరలిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా మైనర్ పిల్లలకు వాహ నాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు తో, పాటు వాహనాన్ని సీజ్ చేస్తామన్నా రు. ఎవర్ని ఉపేక్షించేది లేదన్నారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబు ల్లు కుమార స్వామి, రవికుమార్, పోలీస్ సిబ్బంది వెంకన్న వలి సోమేశ్వర్ నాయక్ తిరుపతి మహేందర్ తదితరులున్నారు.

పిఎంఎస్ఎస్‌వై ఆస్పత్రిలో కూలిన సీలింగ్

కేఎంసి ఆవరణలోని మల్టీ స్పెషాలిటీ ఐదవ అంతస్తులో ప్రమాదం.



నవతెలంగాణ-మట్టెవాడ

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా కాకతీయ మెడికల్ కళా శాల ఆవరణలో ఆరంత స్తులో కట్టించిన పిఎంఎస్ఎస్‌వై ఆస్ప త్రి ఐదవ అంతస్తులో సీలింగ్ ఒక్కసారిగా కూలి కింద పడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కేఎంసీలో ఉన్న సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రజ లకు కార్పొరేట్ లెవల్లో సేవలు అందించాలని లక్ష్యంతో హైటెక్ అంగులతో ఆసు పత్రి నిర్మాణం జరిగింది ప్రస్తుతం మెరుగైన చికిత్సలు అందుతున్నప్పటికీ ఆసుప త్రి నిర్మాణంలోడొల్లతను బట్టబయలైంది ఐదవ అంతస్తులో ఉన్న పీడియాట్రిక్ విభాగంలో శుక్రవారం ఒక్కసారిగా సీలింగ్ కూలింది. ఆ సమయంలో అక్కడ రోగులు ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పినట్లు అయింది. ఐదవ అంతస్తులో అందరూ నడుచుకుంటు వెళ్లే దారిలో పై కప్పు పియుపి శిట్లు ఒక్కసారిగా కులాయి గత కొంతకాలంగా ఏసీల నుండి వచ్చే నీరు లీకేజీ అయ్యి పియుపి షీట్లు నానుతున్న ఆసుపత్రి నిర్వహకులు పట్టించుకోకపోవడంతో ఒక్కసారిగా శుక్రవారం కూలినట్లుగా పలువురు ఆరోపిస్తున్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



నవతెలంగాణ-మట్టెవాడ

పెండింగ్లో ఉన్న 5300 వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా యువమోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు గోదాసి చిన్న తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షులు ప్రబారి బండి సాంబయ్య యాదవ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా యువ మోర్చా కార్యదర్శి తెలకపల్లి సురేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం వరంగల్ చౌరస్తాలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రబరి బాల్రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, ఉపాధ్యక్షులు ఏరుకుల రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, రజక సెల్ కన్వీనర్ కొత్తపల్లి రాజేష్ ,జనరల్ సెక్రెటరీ బైరి హరీష్, కొత్త కొండరాజు, పూలబోయిన భరత్, ఓం ప్రకాష్, సోను, తదితరులు పాల్గొన్నారు.